Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ★★ Telephone: 1343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 6 :: సంచిక 169 | విజయవాడ, డిసెంబర్ 21, 1965 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

**చందా రేట్లు**

| | ఏజెంట్ ద్వారా రు. న.పై. | పోస్టుద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 2 65 | 2-75 |
| మూడు మాసాలకు | 7-75 | 8-00 |
| ఆరు మాసాలకు | 15-50 | 16-00 |
| సంవత్సరానికి | 31-00 | 32-00 |

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2.

## పెరుగుతున్న నాగరికత

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 — చతుర్థ ప్రణాళికలో సొంతంగా గడ్డాలు చేసుకునేవారిసంఖ్య పట్టణ ప్రాంతాలలో నూటికి 2.5 వంతులు, గ్రామ ప్రాంతాలలో నూటికి ఒక వంతు పెరగగలదని విదేశీ వాణిజ్యానికి సంబంధించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ జరిపిన పరిశీలనలో వెల్లడైనది.

పట్టణ జనాభాలో 20-30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారిలో నూటికి 60 మంది, గ్రామీణ జనాభాలో నూటికి అయిదుగురు సొంతంగాగడ్డాలు చేసుకుంటారని కూడా ఈ పరిశీలనవల్ల తేలింది.

# ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడుగా డిగోల్ తిరిగి ఎన్నిక

## ప్రత్యర్థి మిటరాండ్‌పై పదిశాతం ఓట్లు మెజారిటీతో విజయం

## విదేశాంగ విధానం మారకపోవచ్చునట

పారిస్, డిసెంబర్ 20—

ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో ఛార్లెస్ డిగోల్ తిరిగి ఎన్నికైనారు.

డిగోల్‌కు మొత్తం పోలైన ఓట్లలో 55 శాతం ఓట్లు వచ్చి పూర్తి మెజారిటీ లభించింది.

మరి కొద్ది ప్రాంతాలలో పోలైన ఓట్లను లెక్కించ వలసి వున్నది.

ఛార్లెస్ డిగోల్‌కు పూర్తి మెజారిటీ లభించినట్టుహోంమంత్రిత్వ శాఖవారు నేటిఉదయం ప్రకటించారు.

రిజిస్టరైన ఓట్ల సంఖ్య 2 కోట్ల 35 లక్షల 59వేల 700. పోలైన ఓట్లు: 2, 41, 24,449. చెల్లిన ఓట్లు: 2, 34, 54, 811. డిగోల్‌కు లభించినవి: 1, 29, 03, 881 (55 శాతం) మిటరాండ్‌కు లభించినవి: 1, 05, 86, 150 (45 శాతం).

ఈ ఎన్నిక ఫలితంగా ప్రెసిడెంట్ ఛార్లెస్ డిగోల్ మరి ఏడేళ్ళపాటు ఫ్రాన్సు అధ్యక్ష పదవిలో వుంటారు.

అతివాద పక్షాల తరపున పోటీ చేసిన ప్రధానప్రత్యర్థి ఫ్రాంకోయిస్ మిటరాండ్ డిగోల్ ఎన్నికకావడం తథ్యమని నిన్నరాత్రే అంగీకరించారు.

డిగోల్ విజయం ఫ్రాన్సు ప్రయోజనాలకు విరుద్ధమని తాను భావిస్తున్నందున డిగోల్‌కు అభినందనలు తెలపబోనని మిటరాండ్ పేర్కొన్నారు.

1967లో జరుగనున్న పార్లమెంటరీ ఎన్నికలలో డిగోల్ విధానాలను (గాలిజం) ప్రతిఘటించి ఫ్రాన్సును కాపాడడానికి తీవ్ర కృషి చేయగలమని అతివాద పక్షాల తరపున మిటరాండ్ హామీ ఇచ్చారు.

కమ్యూనిస్టు ఓట్లను చీల్చగలగడమే

(మిగతా 2 వ కాలంలో)

## ముఖ్యమంత్రికి స్వల్ప అస్వస్థత

విశాఖపట్టణం, డిసెంబర్ 20— కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డితోపాటు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో నాలుగు రోజులపాటు పర్యటించవలసివున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి స్వల్ప అస్వస్థత ఏర్పడిన కారణంగా తమ పర్యటనను రద్దుచేసుకున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విశాఖపట్టణం నుంచి హైదరాబాద్ తిరిగి వెళతారు.

కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హౌరానుంచి నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. ఆయన నిన్న సాయంత్రం ఇక్కడ నుంచి శ్రీకాకుళంలో పర్యటించే నిమిత్తం బయలుదేరి వెళ్ళారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డిలు ఆయన వెంట శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్ళారు.

## మద్రాసు గవర్నర్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, డిసెంబర్ 20—మద్రాసు గవర్నర్ శ్రీ జయ చామరాజ వడియార్ వ్యక్తిగత హోదాలో ఒకరోజు పర్యటనకై ఢిల్లీనుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఆయన నేటి సాయంకాలం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు.

## పాకిస్తాన్, ఇండియాల మధ్య శాంతి ఆవశ్యకత

### మధ్య ప్రాచ్య దేశాల నాయకుల అభిలాష

న్యూఢిల్లీ, డిసెంబరు 20—

చైనా సామ్రాజ్యవాద విధానాలను అరికట్టడానికి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాంతి అత్యంత ప్రధానమని కొన్ని మధ్యప్రాచ్యదేశాల నాయకులు భావిస్తున్నట్టు ఉత్తరప్రదేశ్ న్యాయశాఖ మంత్రి అలీ జహీర్ తెలిపారు.

ఇటీవల జరిగిన ఇండియా, పాకిస్తాన్ సంఘర్షణపై భారతదేశపు వైఖరిని వివరించే నిమిత్తం మధ్యప్రాచ్యదేశాలు కొన్నింటిలో పర్యటించిన భారతీయ సుహృద్భావ ప్రతినిధి వర్గానికి అలీ జహీర్ నాయకుడు.

ఈ పర్యటనలో వారు కువైట్, లెబనాన్, జోర్డాన్, సైప్రస్, ఇరాక్, ఇరాన్‌లను సందర్శించారు.

చైనా సామ్రాజ్యవాద విస్తరణ విధానాలవల్ల ఈ దేశాలవారంతా తమ ఆందోళనను వ్యక్తంచేశారని, ఈ ముప్పును ఇండియా, పాకిస్తాన్‌లు తట్టుకొనగలవన్న అభిప్రాయాన్ని పెలిబుచ్చారని జహీర్ చెప్పారు.

అయితే ఇందుకు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాంతి అవసరమని వారు భావించారన్నారు.

అఖిల భారత న్యాయశాస్త్ర అధ్యాపకుల సప్తమ వార్షిక మహాసభ డిసెంబర్ 30, 31 తేదీలలో ఎర్నాకుళంలో జరుగుతుంది.



అమెరికా ప్రయోగించిన జెమిని-7 రోదసీనౌక లోపలి దృశ్యం

## ఇండియాకు బ్రిటన్ ఋణం

### ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— ఇండియాకు బ్రిటిష్ ప్రభుత్వం రు. 5,33 కోట్ల రూపాయల మేరకు ఋణసహాయం చేయడానికి ఉద్దేశించిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

వడ్డీలేకుండా ఇండియాకు బ్రిటన్ అందజేస్తున్న ఋణాలలో ఇది రెండవది.

కడచిన అక్టోబర్‌లో దాదాపు 13.32 కోట్ల రూపాయలమేరకు వడ్డీ లేకుండా బ్రిటన్ ఇండియాకు ఋణ సహాయం చేసింది.

ఇప్పుడు సంతకాలు చేసిన ఋణసహాయాన్ని ఇండియాలో లోహం ఉపయోగించే పరిశ్రమలు సమర్థంగా పనిచేయడానికి వినియోగిస్తారు.

విడిభాగాలను బ్రిటన్‌నుంచి దిగుమతి చేసుకొనే భారత బ్రిటిష్ సంస్థలకు ఈఋణ సహాయం లభ్యమౌతుంది.

ఇండియాలో బ్రిటిష్ సహాయంతో పనిచేసే సంస్థలకు ఈవిధంగా సహాయంచేయాలని బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య మాజీ ప్రధాన కార్యదర్శి సర్ నార్మన్ కిప్పింగ్ సూచించారు.

ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వం తరపున ఆర్థికశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ సి. ఎస్. కృష్ణమూర్తి, బ్రిటిష్ హైకమిషనర్ జాన్‌స్ట్రీమన్ తరపున ఇ. ఎ. మిర్‌స్టైల్ సంతకాలు చేశారు.

## కాశ్మీర్‌పై ఇండియా వైఖరికి నేపాల్ రాజు సమర్థన

### స్వయం నిర్ణయాధికార సూత్రం దేశంలోని అంతర్భాగానికి వర్తించదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

"స్వయం నిర్ణయ సూత్రం కేవలం వలస ప్రాంతాలకు, ధర్మకర్తృత్వం క్రిందఉన్న భూభాగాలకు మాత్రమే అనువర్తిస్తుందని సార్వభౌమాధికారంగల దేశాలలోని భాగాలకు ఇది ఎంతమాత్రం వర్తించదని" ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, నేపాల్ రాజు మహేంద్ర నేడిక్కడ పునరుద్ఘాటించారు.

నేపాల్ రాజు పర్యటన అనంతరం ప్రధాన మంత్రితో చేసిన సంయుక్త ప్రకటనలో ఇండో-పాకిస్తాన్ వివాదాలు మూడవ దేశం జోక్యం లేకుండా రెండు దేశాలమధ్య శాంతియుతంగా ముఖాముఖి సంప్రదింపుల ద్వారా పరిష్కార మవ్వాలని పేర్కొన్నారు.

రాజు మహేంద్ర, ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ఈ సంయుక్త ప్రకటనలో అన్ని సమస్యలు సైనిక సంబంధమైన బెదరింపులతో పనిలేకుండా శాంతియుతంగా పరిష్కారమవ్వాలనే తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఇండియా, నేపాల్ దేశాలుఅవలంబించిన విధానం సహజీవన సిద్ధాంతం మొదలయిన విధానాలలో తమ విశ్వాసాన్ని మరొకసారి ఈ ప్రకటనలో వెలిబుచ్చాయి. ఈ విధానాలు శాంతిని పరిరక్షించి, సార్వభౌమిక దేశాలమధ్య సమానత్వాన్ని స్థాపించినట్టు ఈ రెండు దేశాలు అభిప్రాయపడుతున్నట్టు వారా సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

ఇండో-నేపాల్ సంబంధాలను ప్రస్తావించి ఈ రెండు దేశాలమధ్య పరస్పర సహకారం, వివిధ రంగాలలో రెండు దేశాలకు లాభదాయకమైన పద్ధతిలో భాగస్వామ్యం అభివృద్ధి చెందడానికి వారు తమ సంతృప్తిని వెలిబుచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌ను రాజుమహేంద్ర ఆహ్వానించారు.

నేపాల్‌రాజు ఇండియా పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారని, రెండు దేశాలకు వీలుగావున్న తేదీలలో ఆయన నేపాల్ వెళ్ళగలరని పేర్కొన్నారు.

## రాజు మహేంద్ర ఖట్మండూ పునరాగమం

ఖట్మండూ, డిసెంబర్ 20—నేపాల్‌రాజు మహేంద్ర, రాణి రత్న ఇండియాలో మూడు వారాల పర్యటన ముగించుకొని నేడిక్కడకు తిరిగివచ్చారు.

వారికి విమానాశ్రయంలో ప్రిన్స్ వీరేంద్ర, రాజకుటుంబ సభ్యులు, మంత్రులు స్వాగతం చెప్పారు.

రాజుమహేంద్రకు స్వాగతం చెప్పడంలో ప్రభుత్వోద్యోగులు పాల్గొనడానికి వీలుగా ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ నేడు సెలవు ఇచ్చారు.

నెక్కు ఖట్మండూ పత్రికలు రాజు మహేంద్ర ఇండియా పర్యటనను గురించి సంపాదకీయాలు వ్రాశాయి. ఇండియాలో పర్యటించిన రాజుమహేంద్రకు అఖండ స్వాగతం లభించిన విషయాన్ని ఆ పత్రికలు ప్రస్తావించాయి.

రాజదంపతులు ఇండియా పర్యటనవల్ల రెండుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడినవని నేపాల్ పత్రికలన్నీ ప్రచురించాయి.

## నేపాల్ పర్యటనకు భారత రాష్ట్రపతి సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— నేపాల్, ఇండియాల మధ్య వున్నతస్థాయిలో సంబంధాలను మెరుగుపరుచుకొనడానికి తమ దేశం సందర్శించవలసిందిగా భారత రాష్ట్రపతి

## ప్రపంచ ప్రసిద్ధ న్యాయశాస్త్రవేత్త జెన్నింగ్స్ మృతి

కేంబ్రిడ్జి, డిసెంబరు 20 —ప్రపంచప్రసిద్ధ న్యాయశాస్త్రవేత్త సర్ ఐవర్ జెన్నింగ్స్ నిన్న అనుపత్రితో నిర్యాణం చెందారు. ఆయన వయస్సు 62సంవత్సరాలు.

సర్ ఐవర్ బ్రిటిష్‌రాజ్యాంగ శాస్త్రవేత్తలలో అగ్రగణ్యుడుగా పేరుపొందారు. ఆయన మలయా, సింహళం, పాకిస్తాన్, మాల్టా, సూడాన్, తదితర దేశాల రాజ్యాంగం ముసాయిదాలను రచించడంలో ప్రముఖపాత్ర వహించారు.

మద్రాసు హోంమంత్రి శ్రీ సి. కృష్ణన్ డిసెంబర్ 19 వ తేదీన మాట్లాడుతూ, హరిజనులకు ప్రభుత్వం ఇప్పటివరకు మంజూరు చేసిన ప్రత్యేక సదుపాయాలన్నింటిని 1975 తర్వాత కూడా కొనసాగించాలని సూచించారు.

## డొమినికన్ రిపబ్లిక్‌లో తిరిగి అల్లర్లు

శాంతోడొమింగో, డిసెంబర్ 20 — డొమినికన్ రిపబ్లిక్‌లో నిన్నరాత్రి కొత్తగా అల్లర్లు ప్రారంభమైనాయి.

శాంటియాగో నగరంలో సైనికదళానికి, దూకుడు తిరుగుబాటు వర్గానికి మధ్య భీకరమైన పోరు పోరాటం జరిగింది. ఇందులో పెక్కు మంది హతులైనట్టు తెలుస్తున్నది.

పోరాటం వార్త వ్యాపించగానే శాంతోడొమింగోలో కూడా దౌర్జన్య కాండ చెలరేగింది. ఒక పోలీస్ మరణించాడు. ఒకరు పుర గాయాలు తగిలాయి.

## లాల్ బహదూర్ శాస్త్రి రంగూన్ ఆగమనం

### విమానాశ్రయంలో బర్మా ప్రెసిడెంట్ నెవిన్ ప్రభృతుల ఘనస్వాగతం

రంగూన్, డిసెంబర్ 20

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కలకత్తానుంచి ప్రత్యేక విమానంలో నేడిక్కడకు వచ్చారు.

శ్రీ శాస్త్రితోపాటు 20 మంది సభ్యులగల ప్రతినిధివర్గం వచ్చింది. భారత ప్రధాని రంగూన్‌లో మూడు రోజులపాటు వుంటారు.

శ్రీ శాస్త్రి వెంట వారి సతీమణి శ్రీమతి లలితా శాస్త్రి, ప్రధాని అంతరంగిక కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ బి. కె. కపూర్‌లు వున్నారు.

ప్రధాని శాస్త్రికి రంగూన్ విమానాశ్రయంలో గుమికూడిన రెండువేల మంది బర్మా పౌరులు భారతీయ, బర్మా పతాకాలతో ఘనస్వాగతం చెప్పారు.

విమానాశ్రయం వెలుపల దాదాపు పదివేల మందిభారతీయులు శ్రీ శాస్త్రికి స్వాగతం చెప్పారు.

గౌరవ వందనం స్వీకరించిన తర్వాత జనరల్ నెవిన్‌తో కలసి ప్రధాని శాస్త్రి అతిథి భవనానికి కారులో వెళ్ళారు.

విమానాశ్రయం నుంచి అతిథిభవనం వరకు గల మార్గం పొడవునా భారతీయ, బర్మా పతాకాలను అలంకరించారు.

### రంగూన్ పయనం

కలకత్తా డిసెంబర్ 20—"నా బర్మాసందర్శన ఫలప్రదం, ప్రయోజనకరంగా వుంటుందని ఆశిస్తున్నాను. బర్మా, ఇండియాల మధ్య మంచి స్నేహసంబంధాలున్నాయి. ఇవి మరింతగా పటిష్టం కాగలవని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని శ్రీశాస్త్రి నేటిఉదయంరంగూన్ వెడుతూ అన్నారు.

మూడు రోజులపాటు బర్మాలో పర్యటించేందుకు ప్రధాని శ్రీ శాస్త్రి నేటి ఉదయం ఇక్కడనుంచి ప్రత్యేక విమానంలో రంగూన్ బయలుదేరినపుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, ఇతర మంత్రులు ఘనమైన వీడ్కోలిచ్చారు.

శ్రీ శాస్త్రితోపాటు శ్రీమతి లలితా శాస్త్రి, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె., ఝా విదేశాంగ శాఖకార్యదర్శి శ్రీ బి. కె. కపూర్ వున్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి దమ్ దమ్ విమానాశ్రయంవద్ద 45 నిమిషాలసేపు వున్నారు.

విమానాశ్రయం వద్ద పత్రికల వారితో ప్రధాని శ్రీ శాస్త్రి మాట్లాడుతూ "ఇదే నేను బర్మా సందర్శించడం ప్రప్రథమం. ప్రెసిడెంట్ నెవిన్‌ను కలుసుకొని, పరస్పరం అభిప్రాయాలు తెలుసుకొనాలనే కుతూహలంతో వున్నాము. బర్మా, ఇండియాలమధ్య మంచి స్నేహ సంబంధాలున్నాయి. ఈ స్నేహ సంబంధాలు కొనసాగాలని, మరింత పటిష్టం కావాలని మేము ఆకాంక్షిస్తున్నాము. నా పర్యటన ఫలప్రదం కాగలదని, ప్రయోజనకరంగా వుండగలదని విశ్వసిస్తున్నాను" అని అన్నారు.

జమ్‌షెడ్‌పూర్‌నుంచి ప్రధాని శ్రీ శాస్త్రి ఇక్కడకు నేటి ఉదయం 8.10 గంటలకు వచ్చారు.

## ఆచార్య భావేతో ప్రధాని శాస్త్రి చర్చలు

జెమ్‌షెడ్‌పూర్, డిసెంబర్ 20— తాను ఆచార్య వినోబా భావేతో జరిపిన చర్చలు ఎంతో హృదయకంగా వున్నాయని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆచార్య భావేతో శ్రీశాస్త్రి రెండున్నర గంటలు నిన్న వివిధ అంశాలపై చర్చించారు.

చర్చలలో అనేక జాతీయ, అంతర్జాతీయ సమస్యల ప్రస్తావన వచ్చినట్టు శ్రీ శాస్త్రి తెలిపారు. వినోబాజీ శాంతే పరమ లక్ష్యంగా వున్నారని, అయితే సంఘర్షణను పాకిస్తాన్ ఇండియాపై రుద్దినదని ప్రత్యామ్నాయ మార్గం లేదని ఆయన అంగీకరించారని శ్రీ శాస్త్రి అన్నారు.

స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను, సమైక్యతను పరిరక్షించేందుకు వచ్చే కొద్ది సంవత్సరాలలో దేశం పూర్తిగా సన్నద్ధపడాలని తాను వినోబాజీకి తెలిపానని ప్రధాని అన్నారు.

"తాష్కెంట్ సందర్శనను గురించి కూడా తెలిపాను. ఏవైనా పరిష్కారం సాధ్యమైతే దానిని పరిశీలించాలని ఆయన సూచించారు. అయితే తాష్కెంట్ సంభాషణలు ఏ దోరణిలో నడిచేది చూడవలసి వున్నది" అని ప్రధాని అన్నారు.

వ్యవసాయం, ఇతర రంగాలలో స్వయంసమృద్ధి సాధనకు గైకొంటున్న చర్యలవల్ల వినోదాభావే హర్షం ప్రకటించారు. ఆహార ధాన్యాల నేరణకు భావే చేసిన సూచనలను పరిశీలించడం జరగగలదని ప్రధాని అన్నారు.

## ఇండియాకు అమెరికా ఆహార ధాన్యాల సరఫరా

### దీర్ఘకాలిక ఏర్పాట్లపై చర్చలకు శ్రీ సుబ్రహ్మణ్యం వాషింగ్టన్ రాక

వాషింగ్టన్, డిసెంబర్ 20—

దీర్ఘకాలిక ప్రాతిపదికపై పి. ఎల్. 480 పథకం కింద ఇండియాకు ఆహారధాన్యాల సరఫరాను గురించి, భారతీయ వ్యవసాయరంగం అభివృద్ధికి అమెరికా చేయదగు సహాయాన్ని గురించి చర్చలు జరిపేనిమిత్తం ఇండియా ఆహార శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడకు వచ్చారు.

అమెరికాకు యిదివరలోనే అందజేసిన పథకాల ప్రకారం విదేశీ సహాయంపై ఆధారపడడాన్ని తగ్గించడానికై 1970-71 సంవత్సరం నాటికి ఆహారోత్పత్తిని 1250 లక్షల టన్నులకు పెంచాలని ఇండియా సంకల్పించింది.

శ్రీ సుబ్రహ్మణ్యం నేడు అమెరికా వ్యవసాయ మంత్రి ఫ్రీమన్‌ను, ఈ సహాయ కార్యక్రమాలతో సంబంధం గల అమెరికన్ అధికారులను కలుసుకొనవున్నారు.

ఆయన యిక్కడ పుసినా అమెరికన్ ఎదుపుల వర్తకులను కూడా కలుసుకుంటారు.

ఇప్పటి కార్యక్రమంప్రకారం శ్రీ సుబ్రహ్మణ్యం మంగళవారంనాడు ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకొనగలరని, బుధవారం నాడు విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తో సంప్రతింపులు జరపగలరని భావిస్తున్నారు.

ఆహారరంగంలో స్వయంసమృద్ధి సాధనపట్ల ఇండియా చిత్తశుద్ధినిగురించిఅమెరికాలో ఏర్పడిన అపోహలు తొలగిపోవడానికి ఇటీవల రోమ్‌లో జరిగిన ఆహార, వ్యవసాయ సంస్థ సమావేశాలలో ఫ్రీమన్‌కు సుబ్రహ్మణ్యం అందజేసిన భారతీయ వ్యవసాయోత్పత్తి పథకాలు, ఢిల్లీనుంచి ఈ సందర్భంలో చేరిన వార్తలు చాలావరకు తోడ్పడినట్టు తెలుస్తున్నది.

ఇండియాను సందర్శించిన అమెరికా వ్యవసాయ బృందాలు ఈ ఏడాది ఆరంభంలో ప్రెసిడెంట్ జాన్సన్‌కు అందజేసిన నివేదిక ఈ అపోహలకు ముఖ్యకారణం.

ఆ బృందాలు ఇండియా చతుర్థ ప్రణాళికలో వ్యవసాయరంగానికి యివ్వబడనున్న ప్రాధాన్యాన్ని గమనించకుండా తృతీయ ప్రణాళికలో జరిగిన ఉత్పన్నాల ఆధారంగా ఈ నివేదిక రచయితచేశాయి.

1970 నాటికి ఇండియాకు అమెరికాలో ఉత్పత్తిఅయ్యే ఆహారధాన్యాలలో సగభాగం అవసరం కాగలదని ఈ బృందాలు సూచించాయి.

ఈ అంశంపై అమెరికన్ అధికారులలో గల అపోహలను తొలగించినా పత్రికలకు, ప్రజలకు యింకా వాస్తవ సమాచారం పూర్తిగా తెలియలేదు.

ఈ పనినికూడా సుబ్రహ్మణ్యం చేయవలసివుంది.

## హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ

### రక్షణ పరికరాల ఉత్పత్తికి వీలుగా విస్తృతంచేయడానికి ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 20—

ప్రస్తుత రక్షణావసరాలకు తగిన అధునాతనమయిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయడానికి హైదరాబాద్‌లో నిర్మించబడుతున్న ఎలక్ట్రానిక్ కర్మాగారం విస్తృతం చేయబడుతుందని ఇక్కడకు న్యూఢిల్లీ నుంచి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

మిగ్ ఫైటర్ విమానాలకు అవసరమయిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తిచేసేందుకు మాత్రమే హైదరాబాద్‌లో ఈ ఎలక్ట్రానిక్ కర్మాగారాన్ని రష్యా సహకారంతో స్థాపించడం జరిగింది. కాని ఇండో-పాక్ వివాదం ఫలితంగా ఏర్పడిన అత్యయిక పరిస్థితివల్ల విదేశాలనుంచి వచ్చే దిగుమతుల విషయమై అనుమానాస్పదమయిన అభిప్రాయం ఏర్పడింది.

విదేశ దిగుమతులు అనుమానాస్పదంగా వుండడం కారణంగా, ప్రస్తుతం దేశ రక్షణకు అవసరమయిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేసేదిగా ఈ కర్మాగారాన్ని విస్తృతం చేయడానికి నిర్ణయించారు.

పారిశ్రామిక అవసరాలకు తగిన ఎలక్ట్రానిక్ పరికరాలనుకూడా ఉత్పత్తిచేసే నిమిత్తం ఈ కర్మాగారాన్ని విస్తృతం చేస్తారు.

ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు కర్మాగారం ఆసియాలోకెల్లా పెద్దది హైదరాబాద్ కర్మాగారమే కావచ్చునని తెలుస్తున్నది.

ఇదేవిధంగా బెంగుళూరులో రక్షణ మంత్రిత్వ శాఖచే నిర్మించబడుతున్న భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కర్మాగారం కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విస్తృతం చేయబడుతున్నది. రక్షణ అవసరాలకు తగిన నూతన పరికరాల ఉత్పత్తిని ఈ వరకే ప్రారంభించడం జరిగింది. ఎత్తైన ప్రాంతాలకు వార్తలను పంపడానికి వీలుగా పరిశోధన జరపడానికి రేడియో ప్రాపగేషన్ యూనిట్ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం నగదును మంజూరు చేసింది.

సరిహద్దు ప్రాంతాలలోవున్న మన జవానులకు వార్తాసౌకర్యాలను పెంపొందించే నిమిత్తం ఈ రేడియో ప్రాపగేషన్ యూనిట్‌ను స్థాపించారు.

1965 డిసెంబర్ 21 మంగళవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మార్గశిర బహుళ చతుర్దశి
చతుర్దశి : రా॥ 1.16 అనూరాధ ప॥ 10.31
వర్జ్యం సా॥ 4.21 నుంచి 6.11 వరకు

● ● ●

1965 డిసెంబర్ 22 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మార్గశిర అమావాస్య
అమావాస్య : రా॥ 2.33 జ్యేష్ఠ : ప॥ 12.06
వర్జ్యం : రా॥ 8.45 నుంచి 10.27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

## ఎలుకల బెడద

మన దేశంలో మనకు చాలినంత ఆహారం పండడం లేదా? మనకు నిజంగా ఆహారపు కొరత వున్నదా? ఉంటే అది ఎందువల్ల ఏర్పడుతున్నది? దాన్ని తొలగించడానికి మార్గాలు లేవా?

ఈ ప్రశ్నలకు సమాధానాలుగా మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ కొన్ని విశేషాలు వెల్లడించింది. ఇవి చాలా ఆసక్తిజనకంగా వున్నాయి.

ఈ సంస్థ జరిపిన పరిశోధన ఫలితంగా వెల్లడి అవుతున్న విషయాలిని: మన దేశంలో పండుతున్న మొత్తం ఆహార ధాన్యాలలో సగానికి సగం మనకు దక్కడంలేదు; ఎలుకలకు, కీటకాలకు, తదితర జంతువులకు పోయినదిపోగా మిగతా ఆది సరియైన నిల్వ సదుపాయాలు లేకపోవడంచేత, మరపట్టడంలో లోపాలచేత నష్టమైపోతున్నది. ఈ విధంగా నష్టమవుతున్న పంట విలువ 4,600 కోట్ల రూపాయల మేరకు వుంటుందట.

సగానికి సగం అంటే చాలా పెద్ద మొత్తమే. ఇంత నష్టపోతున్నప్పటికి మన ఆహారంకొరత ఏడాదికి సుమారు 60 లక్షల టన్నులు మాత్రమే. దీన్నిబట్టి ఎలుకలు మొదలైన వాటి బారినుంచి పంటను రక్షించుకుంటే చాలు; సరియైన పద్ధతులలో ధాన్యాన్ని నిల్వచేసుకుంటే చాలు; మన ఆహారం కొరత భర్తీకావడమేకాక అందరికీ పుష్కలంగా లభించడమే కాక, ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి కూడా చాలినంత ధాన్యం మిగులుతుందన్నమాట.

మైసూరు సంస్థ పరిశోధనా ఫలితాలు నిజమైతే, కొన్ని సందేహాలు రాకమానవు. ఇప్పుడు మనం పండిస్తున్నదే మనకు ఎక్కీ తొక్కీ అయినప్పుడు ఇంకా పండించడం దేనికి? ఈ అధికోత్పత్తి పథకాలు, భారీ ప్రాజెక్టులు, ఆహారం దిగుమతులు, ఎరువుల దిగుమతులు, రేషనింగు— ఇవన్నీ దేనికి? ఇంత సంక్షోభం దేనికి?

వీటన్నిటిపై ఖర్చుచేసే మొత్తంలో సగమైనా ఖర్చుచేస్తే పండించిన ధాన్యాన్ని కాపాడుకోలేమా? ధాన్యం నిల్వచేయడానికి శాస్త్రీయమైన పద్ధతులనేకం వున్నాయి. వాటిని అనుసరించకపోవడం మన లోపమే. సరియైన విధంగా, చాలినన్ని గోదాములను నిర్మించుకుంటే ఈ కొరత వుండబోదా?

మైసూరు సంస్థ ప్రకటించిన లెక్కల ప్రకారం ఆరు ఎలుకలు చేరి ఒక మనిషికి కావలసిన ఆహారాన్ని భక్షిస్తాయి. దేశంలో మొత్తం ఎలుకల సంఖ్య 240-500 కోట్లమధ్య వుంటుందట. ఇవి కనీసం నాలుగవ వంతు పంటను పాడుచేస్తున్నాయట.

దీన్నిబట్టి కనీసం ఎలుకల బెడదను తొలగించుకున్నా చాలునన్నమాట. ఇటు ఎలుకల నిర్మూలనం, అటు నిల్వ సౌకర్యాల అభివృద్ధి సమానాంతరంగా సాగితే మన ఆహార సమస్య పటాపంచలైపోతుంది. ఈ ప్రయత్నం ఇంతవరకు ఎందుకు జరగలేదో మరి?

## ఆసియాలో అక్షరాజ్యాలు

రెండవ ప్రపంచ యుద్ధంనాటి జర్మనీ, ఇటలీ, జపాన్ కూటానికి దీటుగా ఆసియాల్లో ఇప్పుడు మూడు అక్షరాజ్యాల కూటం తయారైంది. అవి చైనా, ఇండోనీసియా, పాకిస్తాన్‌లు. చివరి రెండు రాజ్యాల సంగతి ఎలా వున్నా, చైనామాత్రం పూర్తిగా ఆనాటి ఫాసిస్టు రాజ్యాలతో పోల్చదగినదే.

వాటివలెనే చైనాకూడా యుద్ధోన్మాదాన్ని పెంచుకున్న దేశం. వాటివలెనే సైనికబలాన్ని విపరీతంగా పెంచుకుంటున్నది. వాటివలెనే ఇరుగు-పొరుగు రాజ్యాలతో కయ్యానికి కాలుదువ్వుతూ వీలైతే కేకబళించాలని చూస్తున్నది. వాటివలెనే ప్రపంచాధిపత్యాన్నికై ఉవ్విళ్లూరుతున్నది.

ఈ దుస్సంకల్పంలో తనకు భాగస్వాములుగా అది ఇండోనీసియా, పాకిస్తాన్‌లను ఎంచుకున్నది. వాటిని తన చేతిలో పావులుగా ప్రయోగించడం దాని ఉద్దేశం. ఇందులో పూర్తిగా కాకపోయినా కొంతమేరకైనా అవి దానికి సహాయపడిన వనడంలో సందేహం లేదు.

ఇందులో పాకిస్తాన్ దుష్టపాత్ర కూడా తక్కువది కాదు. ఇండియాపై కక్ష సాధించడానికే అది పాశ్చాత్య సైనికకూటాలలో చేరింది. అమెరికానుంచి కొన్నివందల కోట్ల మేరకు ఆయుధ సహాయాన్ని పొందింది. అయినా, అమెరికా అంతకుమించి ఇండియాకు వ్యతిరేకంగా తనకు సహాయపడలేదని తేలిపోయేసరికి చైనావైపు మొగ్గుచూపింది. దానితో మైత్రి నెరపింది.

దీనికి ప్రతిఫలంగా అది చైనానుంచి ఆయుధ సహాయాన్నికూడా పొందుతున్నట్లు కొన్ని వార్తలు తెలుపుతున్నాయి. లండన్ "టైమ్స్" మొన్న ప్రచురించిన కరాచీ వార్త ప్రకారం మూడు పాక్ కాల్బల దళాలకు ఆయుధ సామగ్రిని చైనా ఇప్పుడు సమకూర్చుతున్నదట. ఇంకా తాను స్వయంగా నిర్మించిననో, రష్యా ఇచ్చినవో మిగ్ విమానాలను కూడా పాకిస్తాన్‌కు సప్లయిచేసినదట. ఇండోనీసియా కూడా రెండు జలాంతర్గాములతో సహా మొత్తం ఆరు నౌకలను పాకిస్తాన్‌కు దానం చేసిందట.

లండన్ పత్రిక ప్రకటించిన ఈ వార్తలో నిజమెంతో తెలియదుగాని ఇండియాకిది ఆందోళనకరమైనదే. అమెరికా, తదితర పశ్చిమ రాజ్యాలిప్పటికీ పాకిస్తాన్ అవకాశవాదాన్ని గ్రహించలేకపోవడం ఆశ్చర్యం, శోచనీయం. పాకిస్తాన్‌ను కాదంటే అది చైనాతో ఎక్కడ పూర్తిగా చేరిపోగలదో అనే భయంతోనే అవి ఇంకా వ్యవహరిస్తున్నాయి. వాటి భయాన్ని వినియోగించుకుంటూనే పాకిస్తాన్ అటు చైనానుంచికూడ సహాయం పొందుతున్నది.

ఇకనైనా పశ్చిమరాజ్యాలకు కనువిప్పు కావడం అవసరం. పాకిస్తాన్‌కు సహాయంచేసే ప్రతి ఆయుధం ఇండియాపై ప్రయోగించడానికే తోడ్పడుతుందని అవి గ్రహించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణమే తమ లక్ష్యమని ఒకవంక చెబుతూ, మరొకవంక దాన్ని విచ్ఛిన్నం చేయడానికి తోడ్పడే చర్యలను కొనసాగించడంలో అర్థమేముంది?

## డిగోల్ విజయం

మరొక ఏడేళ్ళపాటు ఫ్రాన్సు అధ్యక్షుడుగా జనరల్ డిగోల్ ఎన్నికయ్యారు. కాని అది ఏమంత ఘన విజయం?

డిసెంబరు అయిదవ తేదీన మొదటి బ్యాలట్‌లో డిగోల్‌కు మెజారిటీ రాలేదు. ఆ తరువాత పదిహేను రోజులలోనే ఫ్రెంచి ప్రజలకు డిగోల్‌పట్ల భక్తి ప్రపత్తులు హెచ్చాయా?

మొదటి బ్యాలట్‌లో డిగోల్‌కు 44 శాతం మాత్రమే ఓట్లు వచ్చాయి. ఆయన ప్రధాన ప్రత్యర్థి మిటరాండ్‌కు 32 శాతం వచ్చాయి. మిగతా ఓట్లను మిగతా అభ్యర్థులు పంచుకున్నారు. ఈసారి డిగోల్‌కు మిటరాండ్‌కు సూటిపోటీ జరిగింది. డిగోల్‌కు 55 శాతం, మిటరాండ్‌కు 45 శాతం ఓట్లు వచ్చాయి. ప్రెసిడెంట్‌గా ఎన్నికకావడానికి ఈ ఓట్లు చాలుగాని, మొత్తం ఓట్లలో డిగోల్‌కు లభించిన శాతం నూటికి ఏభైకంటె తక్కువే.

మితవాద పక్షాలన్నీ డిగోల్‌కే ఓటుచేసి వుండవచ్చు. అతివాద పక్షాలు సమర్థిస్తున్న మిటరాండ్‌ను ఎన్నుకోవడం ఫ్రెంచివారికి గిట్టకపోయివుండవచ్చు. అతివాదంకంటె "గాలిజమే" నయమని వారు భావించి వుండవచ్చు. అందుకే కొద్ది మెజారిటీతోనైనా డిగోల్‌ను గెలిపించి వుండివచ్చు.

వందలాది పార్టీల అరాజకంనుంచి, దినదిన మంత్రివర్గాలనుంచి ఫ్రాన్సును కాపాడి రాజకీయ, ఆర్థిక సుస్థిరతను కూర్చిన డిగోల్‌కు ఇది ఏమంత ఘనవిజయం? ఫ్రాన్సు పునరుద్ధారకుడుగా, దేశమే తాను, తానే దేశంగా భావించుకున్న డిగోల్‌పై అంతగా గర్వకారణం కాని ఈ విజయం ఎట్టి ప్రభావాన్ని తీసుకువస్తుందో చూడవలసిందే.

# స్వతంత్ర భారత సేనకు కొత్త రూపురేఖలు

ఇటీవలి ఇండో-పాక్ సంఘర్షణలో భారతీయ సేన ప్రదర్శనంలో ఏ దేశం సేనకు తీసిపోదని నిరూపితమైనది.

భారతీయ సైన్యం లోగడ ఇండియాలోనే కాక ప్రపంచంలోని అనేక దేశాలలో విభిన్న బాధ్యతల నిర్వహణకు ఆహ్వానించబడింది. ధైర్యంతోను, దక్షతనిరతితోను వారు తమబాధ్యతలను నిర్వర్తించి అందరి ప్రశంసలు పొందారు.

గత 18 సంవత్సరాలలోను మన సైన్యం భారతీయ ప్రజాహృదయాలలో స్థానం సంపాదించుకున్నది. కాశ్మీర్‌లోను, హైదరాబాద్ సమీపనలోను, గోవా విముక్తిలోను మన సైన్యం చాకచక్యంగా వ్యవహరించింది. దీన్నిబట్టి, మన సైన్యం చుడుకుదనాన్ని, దాని నాయకుల సామర్థ్యాన్ని మనం అంచనా వేసుకొనవచ్చు. తగిన నాదన సంపత్తిని సమకూరిస్తే మన సైన్యం ఎలాంటి దురాక్రమణదారునైనా సమర్థంగా ఎదుర్కొనగలదని చెప్పవచ్చు.

ఇటీవల సంవత్సరాలలో కొరియా, ఇండోచైనా, కాంగో, ఈజిప్టులలో మన సైన్యం నిర్వహించినపాత్ర దాని ఖ్యాతికి మరింత వన్నె చేకూర్చింది.

మన నౌకా, వైమానిక బలాలు ఇంకా శైశవావస్థలో వున్నప్పటికీ— అవి కూడా తమ సామర్థ్యాన్ని ప్రశంసనీయంగా ప్రదర్శించాయి. ముఖ్యంగా మన వైమానికదళం ప్రదర్శించిన శక్తిసామర్థ్యాలు అద్వితీయం.

మన సైనిక దళాలను మరొకవిధంగా కూడా మనం ప్రశంసించవలసి వున్నది. మన స్వాతంత్ర్య పరిరక్షణకు, దేశభద్రతకు జాతీయ సమైక్యం అవసరమని మనం ప్రతిరోజు చెబుతూ వుంటాము. మన సైన్యానికి జాతీయ సమైక్యంలో అవంచల విశ్వాసం వున్నది. ప్రతి భారతీయ సైనికుడు, వైమానికుడు, నావికుడు ముందు భారతదేశాన్ని గురించే ఆలోచిస్తాడు. తరువాతనే ఏ విషయమైనా యోచిస్తాడు. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చారు పరస్పరం అన్నదమ్ములవలె సంచరిస్తారు. భాషా విభేదాలను, ప్రాంతీయ వైమనస్యాలను వీరు పాటించరు. ఇది నిజంగా సంతోషించవలసిన విషయం. మన వ్యక్తిగత, ప్రజాహిత జీవనాలలో ఈ ఆదర్శాన్ని మనం పాటించాలి.

### బ్రిటిష్ పాలనలో...

బ్రిటిష్ పరిపాలనలో భారతదేశం బ్రిటిష్ ఇండియాగాను, సంస్థానాలుగాను విభజించబడింది. చిన్నా, పెద్దా సంస్థానాలు కలసి మొత్తం

**డాక్టర్ కైలాసనాథ్ కట్జూ**
**(కేంద్ర రక్షణ శాఖ మాజీమంత్రి)**

అరువందల వరకు వుండేవి. ఇవి దేశంలో ఎనిమిదింట మూడు వంతుల భూభాగాన్ని ఆక్రమించి వుండేవి. అయితే, దైవకృపవల్ల ఈ సంస్థానాలను భారతదేశంలో విలీనంచేయడంవల్ల వీటి సమస్య పరిష్కారమైపోయింది. బ్రిటిష్ ఇండియా, సంస్థానాలు అనే వ్యత్యాసం తొలగిపోయింది. అయితే, ఆ వ్యత్యాసం వున్నంత కాలం మన సాయుధ బలాలపై దీని ప్రభావం వుంటునే వచ్చింది. ఈ సంస్థానాలకు చెందిన ప్రజలను సాయుధబలాలలోకి తీసుకొనరాదన్న నిబంధన ఏదీ లేకపోయినప్పటికీ, ఆచరణలో మాత్రం వారిని సైన్యంలోకి తీసుకొనడం జరిగేది కాదు. కొన్ని సంస్థానాలకు సొంత సైన్యాలు వుండేవి. ఇంపీరియల్ సర్వీసు ఫోర్సెస్ అన్న పేడగల వాటిలోకి ఆయా సంస్థానాలలోని పౌరులను "రిక్రూట్" చేసుకునేవారు. అయితే, అలాంటి సంస్థానాల సంఖ్య స్వల్పం. తత్ఫలితంగా దేశంలోని బహుళ సంఖ్యాక ప్రజలకు సైన్యంలో చేరి, దేశసేవ చేసే అవకాశం లభించేది కాదు.

అదే విధంగా బ్రిటిష్ ప్రభుత్వం మన ప్రజలను సైనిక, సైనికేతర జాతులుగా విభజించడంవల్ల కూడా ఈ దుష్ఫలితమే కలిగింది. ఇందువల్ల కోట్లాది ప్రజలు సైన్యంలో చేరి, దేశరక్షణలో తమ కర్తవ్యాన్ని నిర్వహించే హక్కును కోల్పోయారు.

ఇప్పుడు ఇండియా రాజకీయంగాను సాంఘికంగాను ఒకే దేశం. ప్రతిజాతీయ జీవనరంగంలోను ప్రతిపౌరునికి సమానావకాశాలను మన రాజ్యాంగం గ్యారంటీ చేస్తున్నది. ఆయుధాలు ధరించడానికి, దేశరక్షణలో పాత్ర ధరించడానికి అవకాశంకలిగి వుండడం అమూల్యమైన హక్కు. ఇది ఏదో ఒక రాష్ట్రి పుగుతపొమ్ముకాదు. సైన్యంలోచేరి దేశసేవ చేయడమనేది ఒక హక్కు: ఒక మహా గౌరవం. ఇందువల్ల, పౌరులలో దేశభక్తి భావం ఏర్పడుతుంది.

మన సైనిక, నావిక, వైమానికులు తమ ధైర్యసాహసాలే కాక, సత్ప్రవర్తనకు కూడా ప్రశంసలు పొందడం సంతోషించవలసిన విషయం. వారు తమ వ్యక్తిగత జీవితంలో కూడా మన అత్యున్నత సంప్రదాయాలకు అనుగుణంగా జీవిస్తారు.

నేడు భారతీయులు తమకు తామే యజమానులు. స్వాతంత్ర్య పరిరక్షణ అన్నది నేడు వారి సమష్టి బాధ్యతేకాదు—అది దేశంలోని ప్రతి భారతీయుని వ్యక్తిగత కర్తవ్యం. ఈ బాధ్యత ఎవరికివారు మరొకరికి అప్పగించవలసింది కాదు: ఇది ప్రతి ఒక్కరి బాధ్యత.

పెరంబూర్‌లోని ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీని సందర్శించినప్పుడు అక్కడి టూరిస్ట్ (రైల్వే) కారులో నేపాల్ రాణి రత్న

## ప్రజలతో కాంగ్రెసు కార్యకర్తల సంబంధాలు

ప్రధాని శ్రీ శాస్త్రి వివరణ

జెమ్‌షెడ్‌పూర్, డిసెంబర్ 20— కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలతో నిత్య సన్నిహిత సంబంధాలు కలిగివుండాలని ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న పేర్కొన్నారు.

విదేశాలపట్ల విధేయతగలవారు, శత్రు ఏజంట్లు చేసే దుష్ప్రచారంతో ప్రజలు పెడత్రోవ పడకుండా కాంగ్రెసు కార్యకర్తలు అప్రమత్తతతో వ్యవహరించాలని ఆయన కోరారు.

విదేశీ సహాయంపై ఆధారపడే ధోరణికి స్వస్తి చెప్పాలని, శాస్త్రవేత్తలు తీవ్రంగా కృషిచేసి, ప్రత్యామ్నాయ మార్గాలను కనుగొనాలని ప్రధాని అన్నారు.

కార్మికులు ఆందోళనలు, సమ్మెలు, జరపరాదని ప్రధాని విజ్ఞప్తిచేశారు.

## జ-న-వా-క్యం

### "వర్తకులను కించపరచే ప్రభుత్వ ఉత్తర్వులు"

సంవత్సరానికి రు. 40 వేలకుపైగా వ్యాపారం టర్నోవర్‌గల ప్రతి వ్యాపారస్థుడు తన లెక్కల పుస్తకాలను ఆయా అమ్మకపు పన్ను అధికారులచే ముద్ర వేయించుకొనవలెనని ప్రభుత్వంవారు గత నెల 20 వ తేదీన ఒక ఉత్తర్వు జారీచేశారు. ప్రభుత్వంవారు ఈ ఉత్తర్వును జారీచేయడానికిగల కారణం గోచరించడంలేదు. ఈ ఉత్తర్వును అమలు జరపడం చాల కష్టతరమయిన విషయం.

ప్రభుత్వంవారిచ్చే "సి" ఫారం మొదలైన పుస్తకాలకోసం వర్తకులు ఆ యా అధికారుల కార్యాలయాలచుట్టు తిరగడంలో పడుతున్న ఇక్కట్లు ప్రభుత్వానికి తెలియనవి కావు. ఇట్టి పరిస్థితులలో ప్రతి వర్తకుడు నూతన సంవత్సరం ప్రారంభమయిన 30 రోజులలో తన యావత్తు లెక్కల పుస్తకాలపై ముద్రవేయించుకొనవలెనంటే తన వ్యాపారం వదిలి అమ్మకపు పన్ను అధికారుల కార్యాలయంవద్ద కొన్ని వారాలపాటు పడిగాపులు పడవలసినదే.

ఏ విధమయిన ప్రతిఫలం అపేక్షించక సంవత్సరానికి సుమారు 16 కోట్ల రూపాయలు అమ్మకపు పన్ను రూపంలో ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చుతున్న వర్తకులపై ప్రభుత్వంవారు ఈ విధమైన అవమానకర ఉత్తర్వును జారీచేయడం చాలవిచారకరమైన విషయం. వర్తకులను అనుమానితులుగా ఎంచి ప్రభుత్వంవారు తమ ఉద్యోగస్థులనే నిజాయితీపరులుగా భావించే విధానం తగదు. వర్తకుల కష్ట నిష్టురాలను, గౌరవ ప్రతిష్ఠలను గుర్తించి ఆచరణసాధ్యం కాక, వర్తకులను కించపరచే ఈ ఉత్తర్వులను ప్రస్తుతం ప్రభుత్వానికి, వర్తకులకుమధ్యగల సత్సంబంధాలు ఇతోధికంగా వృద్ధిచెందడం దృష్ట్యా అయినా- వెంటనే ఉపసంహరించవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

పచ్చిపులుసు వెంకటసుబ్బారావు.
అధ్యక్షుడు, విజయవాడ వాణిజ్యమండలి.

### రాష్ట్రీయంత వైద్య మండలి ఎన్నిక

హైదరాబాద్, డిసెంబరు 20 — ఉస్మానియా మెడికల్ కాలేజి డెంటల్ విభాగానికి చెందిన డాక్టర్ సి. గోపాలరెడ్డి, డాక్టర్ బి. రామమూర్తి, డాక్టర్ సి. రాములు ప్రభృతులు రాష్ట్రీయంత వైద్యమండలికి ఎన్నికయినట్టు నిన్న ఇక్కడ వెలువడిన రాష్ట్రీ గెజెట్ ద్వారా తెలుస్తున్నది.

దంత వైద్యమండలికి ఎన్నికలను రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బి. ఆర్. మెహ్రో నిర్వహించారు.

రాజస్థాన్ ప్రభుత్వం జిల్లాలమధ్య ఆహార ధాన్యాల రవాణాను నిషేధించినట్టు జైపూర్‌వార్త.

## పార్లమెంటరీ వ్యక్తి

బ్రిటన్‌లోని భారత మిత్రుడు

# లార్డ్ ఫెన్నర్ బ్రాక్వే

ఇండియాలో మూడు వారాలపాటు పర్యటనకు వచ్చిన బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు లార్డ్ ఫెన్నర్ బ్రాక్వే కూడా పర్షియలవలెనే ఇండియాలో పుట్టినవాడే. అయితే, భారతస్వాతంత్ర్యోద్యమాన్ని చర్చిల్ తీవ్రంగా ద్వేషిస్తున్న సమయంలో శ్రీ బ్రాక్వే దాన్ని పూర్తిగా సమర్థించినట్టివాడు.

స్వాతంత్ర్యవాదులు, వలసతత్వ పీడితులు ప్రపంచంలో ఎక్కడవున్నా, వారందరికీ బ్రాక్వే మిత్రుడే. లండన్‌లో వలసతత్వ వ్యతిరేక ఆసియా, ఆఫ్రికా ఖండాల మహాసభను స్థాపించి, దానికి ఆయనే అధ్యక్షుడైనాడు. సామ్రాజ్య వాదం, వలసతత్వం ప్రపంచంలో ఎక్కడ తమకబంధహస్తాలను దాచినా, దానికి వ్యతిరేకంగా ఎంతచిన్నగానైనా బ్రాక్వే గొంతు వినిపిస్తుంది. ఈ విషయంలో ఆయన బ్రిటిష్ లేబర్ పార్టీతో కూడా విరోధపడక తప్పలేదు. తాను చిన్నప్పటినుంచి ఎంతగానో ప్రేమించి, అభిమానించిన లేబర్ పార్టీ వలసతత్వాన్ని పూర్తిగా ప్రతిఘటించడం లేదన్న అభిప్రాయం కలిగినప్పుడు ఆయన ఆపార్టీలోనే అంతర్భాగంగా "స్వతంత్ర కార్మికవర్గం" స్థాపించాడు.

శ్రీ బ్రాక్వేకు ఇండియాపట్ల, భారతస్వాతంత్ర్యోద్యమంపట్ల గల అభిమానం ఈనాటిదికాదు. ఈ శతాబ్దం ప్రారంభంలో "లోకమాన్య" బాలగంగాధర తిలక్‌ను బ్రిటిష్ ప్రభుత్వం మాండలే జైలుకు పంపించినప్పుడే ఆయన దాని చర్యను ఖండించాడు. అప్పటి నుంచి భారతస్వాతంత్ర్యోద్యమాన్ని ఆయన మనస్ఫూర్తిగా-గట్టిగా సమర్థిస్తూవచ్చాడు.

శ్రీ బ్రాక్వే 1888 లో కలకత్తాలో జన్మించాడు. ఆయన తండ్రి అప్పట్లో భారత ప్రభుత్వంలో ఉద్యోగి. నాలుగు సంవత్సరాలు ఇండియాలో పెరిగిన తర్వాత శ్రీ బ్రాక్వేతల్లిదండ్రులతోపాటు 1892 లో లండన్ వెళ్ళిపోయాడు. తరువాత 1927లో ఆయన మరొకసారి ఇండియా వచ్చాడు. అప్పటికి ఆయన వయస్సు 40 సంవత్సరాలు. ఆ యేడాది మద్రాసులో జరుగుతున్న కాంగ్రెసు మహాసభకు హాజరుకావాలని ఆయన కుతూహలపడి, అక్కడికి వెడుతుండగా, ఆయన కారు ప్రమాదంలోచిక్కుకుని, ఒక మద్రాసు ఆసుపత్రిలో మూడు నెలలు చికిత్స పొందాడు. అప్పుడు కాంగ్రెసు మహాసభల సందర్భంలో మద్రాసులో వున్నంత కాలం గాంధీకీ, పండిట్ నెహ్రూలకు రోజు ఆసుపత్రికివెళ్ళి శ్రీ బ్రాక్వేను పరామర్శించేవారట.

శ్రీ బ్రాక్వే ఇంతవరకు తాజ్‌మహల్‌ను చూడలేదట. అందువల్ల, ఈసారి ఆ అద్భుత నిర్మాణాన్ని సందర్శించాలని ఆయన కుతూహలపడుతున్నారు.

భారత స్వాతంత్ర్యోద్యమానికి బ్రిటన్‌లో వుండి ఆయన కూర్చిన దోహదానికి గుర్తింపుగా ఇండియా ప్రభుత్వం ప్రత్యేక అతిథిగా ఆయనను మన దేశం ఆహ్వానించింది.

శ్రీ బ్రాక్వే వయస్సు 78 సంవత్సరాలు.

—టి

## బొంబాయిలో వర్తకుని అరెస్టు

బొంబాయి, డిసెంబరు 20 — స్థానిక వర్తకుడు అనిల్‌కుమార్ ఛోక్సీని నిన్న ఉదయం పోలీసులు అరెస్టుచేశారు. ఆయనను ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచారు. ఆయన విదేశీ ద్రవ్య మారకం నిబంధనలను ఉల్లంఘించినట్టు ఆరోపించారు.

## డిగోల్ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

డిగోల్‌కు మెజారిటీ రావడానికి కారణమని భావిస్తున్నారు.

చార్లెస్ డిగోల్ అధ్యక్షపదవికి ఎన్నిక కావడమంటే ఆయన విధానాలను ప్రెంచి ప్రజలు బలపరిచినట్టేనని డిగోల్ అనుయాయులు పేర్కొన్నారు.

ఓటర్లలో చాలమంది, అనగా నూటికి 16 వంతుల వరకు పోలింగ్‌కు హాజరుకాలేదు. అందుచేత డిగోల్‌కు రావలసిన మెజారిటీ ఓట్లు తగ్గినవని భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ డిగోల్ ఈ ఎన్నికలో విజయాన్ని సాధించినప్పటికి 1967 లో జరుగనున్న పార్లమెంటరీ ఎన్నికలలో తమనుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొనవలసి వస్తుందని అతివాదపక్షాల తరపున పోటీచేసిన ప్రధాన ప్రత్యర్థి మిటరాండ్ నే దిక్కడ అన్నారు.

మొదటి ఘట్టం ఎన్నికలలో చైనా అనుకూల కమ్యూనిస్టులు మిటరాండ్‌కు ఓటు చేశారు. కాని మితవాద పక్షాల అభ్యర్థి (కమ్యూనిస్టు కాదు) శ్రీ జీన్ లక్స్‌టిక్సర్ విగ్నాంకర్ డిగోల్‌కు ఎవరూ ఓటు చేయవద్దని విజ్ఞప్తి చేసినమీదట చైనా అనుకూల కమ్యూనిస్టులు నిన్న జరిగిన పోలింగులో డిగోల్‌కు ఓటు చేయగలరని గాలిస్ట్ వర్గాలవారు ఆశించారు.

విదేశాంగ వ్యవహారాలకు సంబంధించి సంతవరకు కామన్ మార్కెట్టు సభ్యదేశాలకు వుమ్మడి వ్యవసాయ విధానాన్ని సాధించడం డిగోల్ ప్రథమ కర్తవ్యమని భావిస్తున్నారు.

వియత్నామ్, "నాటో", కమ్యూనిస్టు దేశాలతో సంబంధాలు, పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాల కంట్రోలు వుండరాదన్నసమస్యలపై ప్రెసిడెంట్ డిగోల్ తన విధానాలను కొనసాగించగలరని భావిస్తున్నారు.

అంతరంగిక వ్యవహారాలకు సంబంధించినంతవరకు ఎన్నికల ప్రచారం సందర్భంలో ప్రభుత్వంపై వచ్చిన తీవ్ర విమర్శలను ప్రతిఘటించడానికి వీలుగా డిగోల్ తన ప్రస్తుత విధానాలను మార్చుకొనగలరట.

ప్రెసిడెంట్ డిగోల్ జనవరి ఎనిమిదవ తేదీన రెండవసారి అధ్యక్షపదవిని స్వీకరిస్తారు. ఆ రోజున ప్రభుత్వంతో కొన్ని మార్పులను గురించి ఒక ప్రకటన చేయగలరట.

ఏమైనప్పటికి ప్రధాని పాంపిడో, విదేశాంగమంత్రి మారిస్ కౌడిమార్విల్, వ్యవసాయశాఖ మంత్రి ఎడ్గర్ పిసానిలు మారబోరని తెలుస్తున్నది.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలబుణభారం

## 328 కోట్లుపైగా వున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 20—

**ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ ప్రాంతాలు 1962 జూన్ 30వ తేదీ నాటికి 328.84 కోట్ల రూపాయల మేరకు అప్పులలో వున్నట్టు రిజర్వుబ్యాంకి తాజాగా జరిపిన పరిశీలన వల్ల తెలుస్తున్నది.**

ఈ మొత్తంలో ఒక్క వ్యవసాయదారులే 271.49 కోట్ల రూపాయల మేరకు బుణపడి వున్నారు. అంటే యిది మొత్తం అప్పులో నూటికి 88.7 వంతులు.

ఈ రాష్ట్రంలో రిజర్వ్ బాంకి యిలాంటి పరిశీలన జరపడం యిదే మొదటిసారి.

గ్రామ ప్రాంతాల బుణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది.

మొత్తం దేశంలోని గ్రామీణ ప్రాంతాలు 2789రూపాయలమేరకు బుణాలలో వున్నట్టు అందనావేశారు.

ఈ అందనాలలో నగదు బుణాలను మాత్రమే లెక్కలోకి తీసుకున్నారుగాని ఇతరమైనవికావు.

రిజర్వుబ్యాంకి పరిశీలన ప్రకారం దేశంలో నగదున ప్రతికుటుంబం 473రూపాయలమేరకు బుణం యివ్వతేలుగా ఆంధ్రప్రదేశ్‌లో యిది నగదున 702 రూపాయలకు తేలింది.

రాష్ట్రంలోని గ్రామప్రాంతాలలో యివ్వదేరిన 328.84 కోట్ల రూపాయల బుణాలలో 37.25 కోట్ల రూపాయలు వడ్డీకి సంబంధించినది.

ఈ సొమ్ములో 143.7 కోట్ల రూపాయల బుణాలు గృహావసరాల నిమిత్తం జరిగినది. అంటే నూటికి 43.7 వంతులన్నమాట.

పోతే పెట్టుబడి, వ్యవసాయ బర్చుల నిమిత్తం నూటికి 37.5 వంతులు ఖర్చు అయింది.

గ్రామప్రాంతాలలో యిప్పటికీ ఈ బుణాలనుపడ్డి వ్యాపారస్తులేచాలావరకు ఇస్తున్నారని ఈ సర్వే పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ ప్రాంతాలలో గల 328.84 కోట్ల రూపాయల బుణాలలోనూటికి 9.5 వంతులు మాత్రమే ప్రభుత్వం నుంచి, సహకార సంస్థలనుంచి, బ్యాంకులనుంచి లభించినవని మిగతా సొమ్ము వడ్డీ వ్యాపారస్తుల నుంచి, ఘాస్వాములనుంచి, వర్తకుల నుంచి, కమిషన్ ఏజంట్లనుంచి, బంధువులు తదితరుల నుంచి తీసుకున్నదేనని ఈ సర్వేలో వెల్లడైనది.

ఈ 9.5 శాతంలో ప్రభుత్వం నుంచి నూటికి 1.6 వంతులు, వాణిజ్య బ్యాంకుల నుంచి నూటికి 0.6 వంతులు, సహకార సంస్థల నుంచి నూటికి 7.3 వంతులు లభించింది.

ఇంతేగాక మొత్తం దేశంలో సహకార సంస్థలు ఇచ్చే బుణాలలో నూటికి 50 వంతులు పదివేల రూపాయలనుమించి ఆస్తి వున్నవారికే లభిస్తున్నట్టు కూడా ఈ పరిశీలనవల్ల వెల్లడైనది.

అయిదువేల రూపాయలకంటె తక్కువ ఆస్తిగలవారిలో నూటికి 10.8 వంతుల మందికి మాత్రమే ఈ బుణాలు లభించాయి.

### తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌చే కాల్పుల కొనసాగింపు

కలకత్తా, డిసెంబర్ 20 — నాడియా జిల్లా కరీంపూరు పోలీస్‌స్టేషన్ అధికారం కిందవున్న షికార్పూరుపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళం డిసెంబర్ 19వ తేదీన కాల్పులు కొనసాగించినట్టు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఈ ప్రాంతంలో పాక్ సైనికులు కడచిన మూడురోజులుగా కాల్పులు జరుపుతున్నారు.

నిన్నటి కాల్పులలో ఇండియా వైపున ఎవరికీ గాయాలు తగలలేదు.

# రొడీషియా ప్రభుత్వంపై గెరిల్లా పోరాటం

## ప్రారంభించవలసి వున్నదని అల్జీరియా అధ్యక్షుడు బౌమెడియన్ సూచన

### కామన్వెల్తుసభ ఏర్పాటుకు ఇండియా సుముఖత్వం

అల్జీర్స్, డిసెంబర్ 23 —

ఆఫ్రికన్ దేశాలు రొడీషియాపై "అల్జీరియన్ యుద్ధం" వంటి పోరాటాన్ని ప్రారంభించవలసి వుంటుందని అల్జీరియా ప్రెసిడెంట్ హౌరిబౌమెడియన్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

అల్జీరియాలో కొత్తగా నియమితులైన మొరాక్కో, కామెరూన్‌ల రాయబారుల నియామక పత్రాలను స్వీకరించిన సందర్భంలో బౌమెడియన్ మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

దక్షిణాఫ్రికాలో తలఎత్తిన ఇజ్రాయెల్ వంటి మరొక ప్రభుత్వాన్ని (రొడీషియా) ఆఫ్రికన్ దేశాలు ప్రతిఘటించవలసి వున్నదని ఆయన హెచ్చరించారు.

### "రొడీషియాపై బలప్రయోగం తప్పదు"

లండన్, డిసెంబర్ 23—రొడీషియాపై బలప్రయోగం తప్పదని జాంబియా విదేశాంగ మంత్రి శ్రీ సైమన్ కాప్ వెస్వే నిన్న ఇక్కడ వక్కాణించారు.

జాంబియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ కాప్ వెస్వే ఇక్కడ బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తోను, కామన్వెల్తు వ్యవహారాల శాఖమంత్రి ఆర్థర్ బాటమ్లేతోను రొడీషియా సమస్యపై చర్చించారు.

ఈ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడనుంచి అమెరికా బయలుదేరి వెళ్ళింది.

రొడీషియాపై బలప్రయోగం జరపడానికి ప్రధాని విల్సన్ అంగీకరించక పోయినప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వం ఈ చర్య తీసుకొనక తప్పనిపరిస్థితి ఏర్పడగలదని ఆయన చెప్పారు.

### టాంజానియా, ఘనాలకు బ్రిటన్ సహాయం కొనసాగింపు

లండన్ డిసెంబర్ 23 — టాంజానియా, ఘనాలు బ్రిటన్‌తో దౌత్యసంబంధాలు త్రెంచుకొన్నప్పటికీ ఈ రెండుదేశాలకు బ్రిటిష్ ప్రభుత్వం తన సహాయాన్ని యథాపూర్వకంగా కొనసాగించగలదని విదేశ సహాయం శాఖ మంత్రిణి శ్రీమతి బర్బారా కాసిల్ నిన్న కామన్సు సభలో ప్రకటించారు.

రొడీషియాకు పెట్రోల్ సరఫరాను నిషేధించే బిల్లును నిన్న లార్డ్స్‌సభ ఆమోదించింది. ఈ బిల్లును కామన్సుసభ ఇదివరకే ఆమోదించింది.

### కామన్వెల్తు సభ : ఇండియా సుముఖత్వం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— రొడీషియా సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అన్వేషించే నిమిత్తం కామన్వెల్తు ప్రధానుల సభ ఏర్పాటు చేసినపక్షంలో దానిలో పాల్గొనడానికి ఇండియా సుముఖంగానే వున్నదని నైజీరియా ప్రధానికి భారత ప్రభుత్వం వర్తమానం పంపినట్టు భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

## స్మిత్ ప్రభుత్వంపై ఆర్థిక ఆంక్షలు

### ఎట్టి ఫలితాలు కానరాలేదని శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 — రొడీషియా ప్రభుత్వంపై విధించిన ఆర్థిక ఆంక్షలు ఇయాన్ స్మిత్ ప్రభుత్వంపై ఇప్పటి వరకు ఏ విధంగాను పనిచేయకపోవడంపట్ల ఇండియా ఆందోళన చెందుతున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ రొడీషియా పెట్రోల్ ఎగుమతులపై నిషేధం ప్రభావం దానిపై వుండకతప్పదని, అయితే ప్రపంచ సంస్థ స్మిత్ ప్రభుత్వానికి స్వస్తి చెప్పడానికి మరింత సమర్థమైన చర్యలను తీసుకోవాలని ఆయన అన్నారు.

జాంబియా పరిస్థితిని ఎప్పుడూ దృష్టిలో వుంచుకోవాలని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

## అగ్నిప్రమాదంలో 12 మంది మృతి

న్యూయార్క్, డిసెంబర్ 23— ఇక్కడకు సమీపంలో వున్న యాంకర్సు ప్రాంతంలో మొన్నరాత్రి సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో తొమ్మిదిమంది పిల్లలతో సహా 12 మంది మరణించారు. "వనుకా" అనేయూదుల దీపావళి పండుక సంచర్భంలో ఈ ప్రమాదం సంభవించింది.

ఆహార వాణిజ్య సంస్థ కేరళలోని వారు తమ రాష్ట్రంలోగల చిన్న, పెద్ద రేవులలో రోజుకు ఎనిమిది, తొమ్మిది వేల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనడానికి అవకాశాలు కలవని కేంద్ర కార్యాయానికి తెలియజేసినట్టు తిరువేంద్రం వార్త.

## పెత్తందారు

## "జడ్జీ అర్హత"

## "రోదసీయానంలో రష్యాదే పైచేయి"

### శ్రీ నికొలయేవ్ ప్రకటన

హవానా, డిసెంబరు 23— రోదసీయానంలో ఇప్పటికీ తమదే పైచేయి అని సోవియెట్ గగన విజేత ఆండ్రియన్ నికొలయేవ్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

సోవియెట్ యూనియన్ చంద్రమండల యాత్రలనేకాక, ఇతర గృహాంతరయానాలను కూడా త్వరలోనే సాధించగలదని ఆయన ప్రకటించారు.

శ్రీ నికొలయేవ్ క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "గ్రాన్మా" కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో కిందటి వారంలో అంతరిక్షంలో జెమిని నౌకం సమాగమ ప్రయోగాన్ని నిర్వహించడంద్వారా అమెరికా మన విజయాన్ని సాధించిందని ఒప్పుకున్నారు.

అంతమాత్రంచేత వారిది పైచేయి అయిందనడం సమంజసం కాదని ఆయన అన్నారు.

# 'వియత్నాంలో వెంటనే యుద్ధ విరమణ'

## శాంతిసాధనకు సంప్రతింపులు ప్రారంభించాలని కూడా ఉథాంట్ విజ్ఞప్తి

### యుద్ధం విస్తరిస్తే ప్రపంచానికి ముప్పు తప్పదని హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబర్ 23—

వియత్నామ్ యుద్ధం మొత్తం ప్రపంచానికి వినాశహేతువని, అందుచేత రణయుద్ధాన్ని నిలిపివేసి, సంప్రతింపులు ప్రారంభించి, శాంతి సాధించక తప్పదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఉథాంట్ నూతన సంవత్సరం సందర్భంలో సందేశమిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

వియత్నామ్ యుద్ధాన్ని తక్షణం నిలిపివేసి, పోప్‌పాల్ కోరినట్టుగా ఉభయ పక్షాలవారు సంప్రతింపులు ప్రారంభించి తుదకు శాంతిని సాధించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఉథాంట్ ఇంకా ఇలా పేర్కొన్నారు: "పోప్‌పాల్ చెప్పినవి శుష్క ప్రియాలుకావు. ఆయన మాటలు లక్షలాది ప్రజల హృదయాలను, మనోభావాలకు ప్రతిబింబిస్తున్నవని నేను నమ్ముతున్నాను."

సమితి జనరల్ అసెంబ్లీ 20 వ సమావేశం సమాప్తమైన కొన్ని గంటల తర్వాత ఈ సందేశాన్ని విడుదల చేశారు.

### గోల్డ్‌బర్గ్ ప్రకటన

వియత్నామ్ యుద్ధంలో అమెరికా అణ్వస్త్రాలు ప్రయోగించగలదని భావించడం పొరపాటని సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నిన్న చెప్పారు.

వియత్నామ్‌లో సంప్రతింపులు ప్రారంభించడానికి సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ అమింబోర్ పాన్ఫాని కొనసాగిస్తున్న ప్రయత్నాలు పూర్తి అయినట్టు తాను భావించడంలేదని ఆయన అన్నారు.

వియత్నామ్ యుద్ధాన్ని అంతమొందించడానికి బేషరతుగా సంప్రతింపులు ప్రారంభించడం అభిలషణీయమని సమితి సభ్య దేశాలు వాంఛిస్తున్నట్టు అమెరికా పూర్తిగా విశ్వసిస్తున్నదని శ్రీ గోల్డ్‌బర్గ్ నిన్న ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆబర్కరోజున మాత్రం తాత్కాలికంగా కాల్పులు నిలిపివేసే విషయమై అమెరికా పరిశీలిస్తున్నట్టు తెలియ వచ్చింది.

క్రిస్మస్‌రోజున కాల్పులు నిలిపివేయాలని వియత్కాంగ్ దళం ప్రతిపాదించింది.

వియత్కాంగ్ దళాలుగనుక కాల్పుల విరమిస్తే, తన సైనికదళాలుకూడా కాల్పులు విరమించాలని అమెరికా ఆదేశాలు సంపగలదట.

అయితే ఈ కాల్పుల విరమణ విషయంలో ప్రెసిడెంట్ జాన్సన్ జోక్యం చేసుకొనరని, దక్షిణవియత్నాంలోని సైనికాధికారులే నిర్ణయించుకొనవలసి వున్నదని వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

### డాక్టర్ గుయెన్‌హుథో ప్రతిజ్ఞ

హాంగ్‌కాంగ్, డిసెంబరు 23—దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సైనిక దళాలు వున్నంతవరకు వియత్నాం ప్రజలు పోరాటాన్ని కొనసాగించి తీరాలని దక్షిణ వియత్నామ్ విముక్తి సంఘటన అధ్యక్షుడు డాక్టర్ గుయెన్‌హుథో గత సోమవారంనాడు విముక్త ప్రాంతంలో ఒకచోట జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రతిజ్ఞ చూసినట్టు నవజైనా వార్త సంస్థ ప్రకటించింది.

వియత్నాం ప్రజలు, విముక్తి సంఘటన ఏకత్రాటిపై నిలచివున్నవని యెట్టికుతంత్రాలయినప్పటికీ, యెంతటి వినాశకర శక్తి అయినప్పటికీ తాము నిర్ణయించుకున్న మార్గంనుంచి మళ్ళించలేవని తమ పవిత్రమైన స్వాతంత్ర్యహక్కులను త్యజించవలసిందిగా ఒత్తిడిచేయలేవని ఆయన ఉద్ఘాటించారు.

మరి పదిసంవత్సరాలేగాదు, ఇరవై సంవత్సరాలవరకైనా, అవసరమైతే వచ్చే తరంలో కూడా విముక్తి పోరాటాన్ని కొనసాగించి తీరగలమని డాక్టర్ గుయెన్‌హుథో పేర్కొన్నారు.

### దానాంగ్ సమీపంలో వియత్కాంగ్ దాడి

సైగాన్, డిసెంబరు 23— వియత్కాంగ్ సైనికదళాలు దానాంగ్‌కుసమీపంలో ప్రభుత్వ సైనికదళాలపై నిన్న దాడి చేశాయి.

లావోస్ సరిహద్దుకు సమీపంలో గల గస్తీకేంద్రంపై కూడా గెరిల్లాలు దాడిచేశారు. సరిహద్దుప్రాంతంలో గల రెండు వంతెనలను రక్షిస్తున్న ప్రభుత్వసైనికులకు సైనిక కార్యాలయానికి మధ్య సంబంధాలు పోయినవని, ఆ ప్రాంతంలో జరిగిన దాడివివరాలు తెలియరాలేదని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

దానాంగ్‌కు 50 కిలోమీటర్ల దూరంలో గల హీవ్‌డక్ జిల్లా ప్రధాన కార్యాలయాన్ని తరలిస్తున్నట్టు సైగాన్ అధికారులు ప్రకటించారు.

## దక్షిణాఫ్రికా ప్రతినిధుల వెలి

న్యూయార్క్, డిసెంబరు 23— సమితి తీర్మానాలను, ఆదేశాలను ఖాతరు చేయకుండా జాతి వివక్షణ విధానాలను కొనసాగిస్తున్నందుకు నిరసనగా దక్షిణాఫ్రికా ప్రతినిధి వర్గానికి గుర్తింపు పత్రాలను నిలిపివేయాలని సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది.

మధ్య ప్రాచ్యంలోని సమితి అత్యవసర దళం ఖర్చులను వచ్చే సంవత్సరాంతం వరకు సమకూర్చడానికి వుద్దేశించిన ఒక తాత్కాలిక ఏర్పాటును కూడా జనరల్ అసెంబ్లీ నిన్న రాత్రి ఆమోదించింది. ఈ అత్యవసర ఏర్పాటుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా 44 వోట్లు వ్యతిరేకంగా 15 వోట్లు వచ్చాయి. 45 రాజ్యాలు వోటింగులో పాల్గొనలేదు. ఈ దళాన్ని 9 సంవత్సరాల క్రితం నియమవిరుద్ధంగా ఏర్పాటుచేయడం జరిగిందన్న తన ఆరోపణకు రష్యా ఈ సందర్భంలో పునరుద్ఘాటించింది.

## ఎమెన్‌లో అంతర్యుద్ధం

### తిరిగి ప్రారంభించగలమని రాజరికవాదుల ప్రకటన

దీరుట్, డిసెంబరు 23— ఎమెన్‌లో తాత్కాలికంగా మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించే సమస్యపై రిపబ్లికన్‌లతో జరిపిన సంప్రతింపులు విఫలమైనందువల్ల తాము తిరిగి అంతర్యుద్ధాన్ని ప్రారంభించగలమని రాజరికవాదులు మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఎమెన్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి తాము రంజాన్ పండుగనాటి నుంచి సాయుధ పోరాటాన్ని ప్రారంభించగలమని రాజరికవాదుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం, భక్తవత్సలం కోయంబత్తూరులో ఇటీవల మాట్లాడుతూ సేలం ఉక్కు ఫ్యాక్టరీని నాల్గవ ప్రణాళికా కాలంలో చేపట్టగలమని చెప్పారు.

# నాగభూమి సమస్యపై శాస్త్రితో సాగనున్న చర్చలు

## శాంతిసాధన బృందం తోడ్పడాలని అజ్ఞాత నాగనాయకుల అభ్యర్థన

కలకత్తా, డిసెంబర్ 23 —

జనవరి 12-16 తేదీలమధ్య ఢిల్లీలో ప్రధాని శాస్త్రితో తాము జరుపనున్న చర్చల సందర్భంగా కోహిమానుంచి తమతోపాటు ఢిల్లీ రావలసిందని నాగభూమి శాంతి సాధన బృందం సభ్యులను అజ్ఞాత నాగనాయకులు కోరినట్టు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా తెలిపారు.

ఢిల్లీనుంచి నిన్న ఆయన గౌహతి వెడుతూ డిమ్‌డిమ్ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అజ్ఞాత నాగనాయకుల ప్రతినిధి వర్గంతోపాటు ఢిల్లీకి తాను శాంతి సాధన బృందంలో మరొక సభ్యుడైన మైకేల్ స్కాట్‌ను వెళ్ళవచ్చునన్నారు.

శ్రీ జయప్రకాశ నారాయణ్‌పై ఇతర కార్యక్రమాలున్నందున బహుశా ఆయన కోహిమా రావడం కుదరకపోవచ్చునన్నారు.

అయితే తాను నిన్న ఉదయం షిలాంగ్‌లో జయప్రకాశ్‌తో మాట్లాడానని, ఆయన ఆ సమయానికి సకాలానికి ఢిల్లీ చేరవచ్చునని చాలిహా చెప్పారు.

## రాజస్థాన్ రంగంలో పాక్‌సేనల కాల్పులు

### 19-20 తేదీలలో

న్యూఢిల్లీ, డిసెంబర్23 — ఈ నెల 19, 20 తేదీలలో రాజస్థాన్ రంగంలో చెక్కుచోట్ల పాకిస్తానీ సైనికులు కాల్పులు సాగించారు.

ఇలా వారు కాల్పులు జరిపిన ప్రాంతాలలో గొజారు, మియాడ్‌పూర్, గాడ్రారోడ్, కెల్నార్‌లు కూడా వున్నాయి. ఈ అన్నిచోట్ల భారతీయదళాలు ఎదురుకాల్పులు జరిపాయి. మియాడ్‌పూర్ ప్రాంతంలో ముందుకు చొచ్చుకురావడానికి పాకిస్తానీ దళాలు యత్నించినవని. అయిన సైనికులు ఎదురు కాల్పులు జరపడంతో వెనుకకు ఉపసంహరించుకున్నవని యిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

లాహోర్ రంగంలో పాక్ సేనలు ఛాసిన్, డోగ్రాయ్, బర్కి, మమ్దోట్, జలాలాబాద్, ఫజిల్కా ప్రాంతాలలోకూడా 19.20 తేదీలలో పాకిస్తానీయులు కాల్పులు జరిపారు.

జమ్మూ-కాశ్మీర్‌లో పాక్ దళాలు 19,20 తేదీలలో గలూతి, జాంగర్ ప్రాంతాలలో యుద్ధ విరమణ శ్రేణి దాటి మన గస్తీ కేంద్రాలపై కాల్పులు సాగించాయి. మన సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో వెనకకు వెళ్ళిపోయాయి.

## గ్రీన్‌వుడ్ స్థానంలో లార్డ్ లాంగ్‌ఫర్డ్

### బ్రిటిష్ వలస వ్యవహారాల మంత్రిగా నియామకం

లండన్, డిసెంబర్ 23 — బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న తన మంత్రివర్గంలో చేసిన స్వల్పమార్పులలో బాటి వలస వ్యవహారాల మంత్రిగావున్న అనితోని గ్రీన్‌వుడ్ లార్డ్ లాంగ్‌ఫర్డ్‌ను నియమించడం.

కార్మికవర్గంలో అతిపాదవర్గానికి చెందిన వారిలా భావింపబడుతున్న గ్రీన్‌వుడ్ విశేష ప్రాధాన్యతలేని భిన్నాంతర అభివృద్ధి వ్యవహారాల శాఖ అప్పగింపబడింది.

ఇంతవరకుఖండాంతరఅభివృద్ధి వ్యవహారాల మంత్రిగావున్న బార్బరాకాజిల్ రవాణా మంత్రిగా నియమితురైనారు. ఒక మహిళ రవాణా శాఖ మంత్రి కావడం బ్రిటన్ చరిత్రలో ఇదే ప్రథమం.

విమానయాన వ్యవహారాల మంత్రిగా వున్న రాయ్ జెంకిన్స్ హోంశాఖ మంత్రిగా నియమితులైనారు.


### రూ. 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో పని చేసే ట్రాన్సిస్టర్ గాజెట్ రేడియో, అన్ని భాగాలూ గ్యారంటీగల జపాన్ కంపెనీ. సంగీతం, వార్తలు ఎక్కడైనా వినొచ్చు. ఆల్ ఇండియా రేడియో దక్కుగా వినిపించే పూచీ ఇవ్వబడును. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజీ రూ. 2-50 అవసరం. కోలు కేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. వచ్చినవెంటనే సొమ్ము వాపసు చేయబడును.

**American Trading Agency**
**Durgiana (R-3) Amritsar**



## JAYANTI నౌకావాహిని

### నూనె రవాణా నౌకలు

| | డిడబ్ల్యులో టన్నుల ప్రమాణం |
|---|---|
| యం.టి. ఆది జయంతి | 33,015 |
| యం.టి. విక్రమ జయంతి | 54,816 |

### సరుకుల రవాణా నౌకలు

| | |
|---|---|
| యస్.యస్. నానక్ జయంతి | 10,902 |
| యస్.యస్. గోవింద్ జయంతి | 10,690 |
| యస్.యస్. ఆర్య జయంతి | 10,521 |
| యస్.యస్. శంకర జయంతి | 10,503 |
| యస్.యస్. బుద్ధ జయంతి | 10,790 |
| యస్.యస్. పార్వతి జయంతి | 10,501 |
| యస్.యస్. గార్గి జయంతి | 10,521 |
| యం.వి. రామ జయంతి | 10,986 |
| యం.వి. కృష్ణ జయంతి | 11,050 |
| యం.వి. గాంధి జయంతి | 10,929 |
| యం.వి. లక్ష్మి జయంతి | 10,050 |
| యం.వి. అశోక జయంతి | 10,030 |

### పెద్ద రవాణా నౌకలు

| | |
|---|---|
| యం.వి. భరత జయంతి | 33,254 |
| యం.వి. గౌతమ జయంతి | 33,287 |
| యం.వి. అక్బర్ జయంతి | 33,264 |
| యం.వి. చంద్రగుప్త జయంతి | 33,297 |
| యం.వి. షాజహాన్ జయంతి | 33,271 |
| యం.వి. కనిష్క జయంతి | 33,338 |
| యం.వి. దేవరాయ జయంతి | 33,284 |
| యం.వి. సముద్రగుప్త జయంతి | 33,257 |

### నూనె/ముడి ఇనుము రవాణా నౌకలు

| | | ఇలవరి తీసుకొనే సమయం |
|---|---|---|
| హల్ నెం. 171 | 21,000 | జనవరి 1965 |
| హల్ నెం. 172 | 21,000 | ఏప్రిల్ 1965 |
| హల్ నెం. 173 | 21,000 | జూలై 1965 |

(ఎమారుగా)

JAYANTI షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు & రిజిస్టర్డ్ ఆఫీసు : 56, జోర్‌బాగ్, న్యూఢిల్లీ-3.
ఇతరత్రా ఆఫీసులు : రహీమ్ మ్యాన్‌షన్, నెం. 1 & 2, రర్డ్‌ఫ్లోర్, బొంబాయి-1.
4/5, బ్యాంక్‌షల్ స్ట్రీట్, కలకత్తా-1.
53, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.

దేశం జీవనాడుల శక్తిపెంపుదల


# సరిహద్దు ప్రాంతాలలో కొత్త రేడియో కేంద్రాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—సరిహద్దు ప్రాంతాలలో ట్రాన్సమిటర్ల ఏర్పాటుకు ఉద్దేశించిన కార్యక్రమానికి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ రూపమిచ్చినట్టు తెలుస్తున్నది.

ఏ కరెన్సీనైనా సులభంగా మార్చుకొనడానికి వీలైన ప్రాంతాల నుంచిగాని లేదా యిప్పటి వాణిజ్య ఒప్పందాల కిందగాని ఈ ట్రాన్సమిటర్ల సేకరణకుగల అవకాశాలను పరిశీలించేందుకై ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది.

సరిహద్దు ప్రాంతాలలో కొత్త కేంద్రాలను ఏర్పాటుచేయడంతోపాటు యిప్పటి ట్రాన్సమిటర్ల శక్తిని పెంచాలని అదనంగా స్టుడియో సౌకర్యాలు కల్పించాలనికూడా సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సంకల్పించింది.

ఈ కార్యక్రమం కింద డైసల్మీర్, జోధ్‌పూర్, చెన్నై, హిమాచల్ ప్రదేశ్, లాహౌల్, స్పితి, గార్వాల్, కుమార్, ఉత్తరకాశి, చమోలి, రుద్రప్రయాగ, దెహరాదూన్, గోరఖ్‌పూర్, దర్భాంగా డార్జిలింగ్, జోర్హట్, గౌలా రా, డిబ్రుగఢ్, సిల్చార్‌లలో 19 కేంద్రాలను నెలకొల్పుతారు.

కాగా కడపటోపాటు పదికేంద్రాల స్థోమతను పెంచనున్నారు. వీటిలో అదనంగా నూరు కిలోవాట్ల ట్రాన్సమిటర్లు నెలకొల్పగలరు.

12 కేంద్రాలలోశాశ్వత ప్రాతిపదికపై స్టూడియోలు నిర్మించనున్నారు.

వీటిలో విజయవాడ, బెంగుళూరు, లక్నో, అలహాబాద్, నాగపూర్, కలకత్తా, బరోడా, రాంచి, జమ్మూ, కటక్, షిల్లాంగ్, చండీఘడ్ వున్నవి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
(ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా.

## టెండరు నోటీసు

నెం. 29/65-66

ఈ దిగువ నుదహరించిన పనికిగాను నీటిపేసిన టెండర్లు K-2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) సూపరింటెండింగ్ యింజనీరువారికి శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 18-1-66 సాయంత్రం 4 గంటలవరకు నీకొనబడును.

| వరుస నెం. | పని పేరు. | ధరావత్తు. | టెండరు ఫారం కంట్రాక్టు కాలముల ఖరీదు. | కాల పరిమితి. |
|---|---|---|---|---|
| 1. | మార్కాపురం రైలు స్టేషను నుండి శ్రీశైలం ప్రాజెక్టు సెంట్రల్ స్టోరుకు సిమెంటు రవాణా చేయుట | రూ. 3100/- | రూ. పై. 10-20 | 2 నెలలు |

టెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగు యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటు వారికి (శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలుజిల్లా) పంపుకొనవలయును.

టెండరు ఫారముల ఖరీదు మార్కాపురంలోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మీద డ్రాఫ్టుగానగాని (లేక) మార్కాపురము పబ్లిక్ ట్రెజరీ చలానుగానగాని "P. W. III Other Remittances" ఖాతాకు శ్రీశైలము ప్రాజెక్టు పబ్లిక్ వర్క్సు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, వారిపేర చెల్లించు సదరు బ్యాంకు డ్రాఫ్టు (లేక) చలాను దరఖాస్తుతో పంపుకొనవలయును.

టెండరు ఫారములకు దరఖాస్తులు 8-1-66 తేదీలోగా పంపుకొనవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలములో 9-1-66 తేదీ తర్వాత ఆఫీసు నందు దొరకును. పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

షరా :- శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరువారివద్ద రూ. 50,000/- లు నిలకడ ధరావత్తు గల కంట్రాక్టర్లు పై ధరావత్తు మొత్తములో 2/5వ వంతు చెల్లించుటకు అనుమతిఇవ్వదగినది.

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగ్ యింజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు).

తాష్కెంట్ సమావేశం:

# రష్యా నాయకులతో ప్రాథమిక చర్చలు

## మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మాస్కో పయనం

### భారత ప్రతినిధివర్గంలో తాను, రక్షణమంత్రి, పెక్కుమంది ఉద్యోగులు వుండగలరని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

రంగూన్ నుంచి తిరిగి నే డిక్కడకు వచ్చిన విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ రేపు మాస్కో వెడుతున్నారు.

ఆయన సోవియెట్‌యూనియన్‌లో కొద్ది రోజులు వుంటారు.

తాష్కెంట్‌లో శాస్త్రి-అయూబ్ సమావేశం సందర్భంలో శ్రీ స్వర్ణసింగ్ మాస్కో వెడుతున్నట్టు రాజకీయ వర్గాలవారు, ఊహాగానాలు చేస్తున్నప్పటికీ, సోవియెట్ ప్రభుత్వం చాలాకాలం క్రితం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని తాను సోవియెట్ యూనియన్ వెడుతున్నట్టు చెప్పడంద్వారా ఈఊహాగానాలకు ఎట్టి ప్రాధాన్య మివ్వడంలేదు.

తాష్కెంట్ సమావేశం విషయంలో ఎట్టి చిక్కులు ఉత్పన్నం కాలేదని, అందుకు తాను మాస్కో వెళ్ళడంలేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ ప్రధాని శాస్త్రితోపాటు రంగూన్ వెళ్ళారు, ఆయన తిరిగి రేపు స్వదేశం రావలసివుంది కాని నేడే వచ్చారు. బర్మా రాజధాని నుంచి శ్రీ స్వర్ణసింగ్ ఒక రోజు ముందు వస్తారని విదేశాంగ శాఖ ఉద్యోగులకు తెలియదు.

తాష్కెంట్ సమావేశం గురించి మాస్కోలో సోవియెట్ నాయకులతో కొన్ని ప్రాథమిక చర్చలు జరపడం తప్పదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

తాష్కెంట్ సమావేశంలో చర్చకు రానున్న అంశాల యోగ్యతలనుగురించి తాము చర్చించబోవడం లేదని, అయితే చర్చలను ఎలా ప్రారంభించాలన్న విషయాన్ని గురించి, పెద్దలును గురించి ప్రాథమిక సంభాషణలు జరపగలమని ఆయన అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ మాస్కోలో రెండు, మూడు రోజులు గడపగలరని అనుకొంటున్నాడు. తాష్కెంట్ సమావేశంలో ఖచ్చితమైన విధానమేదీ వుండబోదని ఆయన అన్నాడు.

తాష్కెంట్ సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధి వర్గం జాబితా దాదాపు పూర్తయినదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

భారత ప్రతినిధి వర్గంలో ప్రధాని శాస్త్రితో పాటు రక్షణ మంత్రి శ్రీ చవాన్, తాను, రక్షణ, విదేశాంగశాఖ, హోం శాఖ, ప్రధాని సెక్రటేరియట్‌కు చెందిన పెక్కుమంది సీనియర్ ఉద్యోగులు వుండగలరని ఆయన అన్నారు.

తాను సోవియెట్ నాయకులతోరొడీషియా, వియత్నాంలతో సహా షెష్కు అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించగలనని శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

సమితిలో ఇటీవల జరిగిన పనిని గురించి కూడా తాను సమీక్షించవచ్చునని కూడా ఆయన అన్నారు.

సోవియెట్ ప్రభుత్వంనుంచి తనకు చాలాకాలం క్రితమే ఆహ్వానం వచ్చినదని, దాన్ని పురస్కరించుకొనే మాస్కో వెడుతున్నానని శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

బర్మాలో ఆసియా సమితి సమావేశానికి వెళ్ళేటప్పుడు మాస్కోలో అగాలని అనుకొన్నానని అయితే అప్పుడు సోవియెట్ నాయకులు పార్టీ సమావేశంలో నిమగ్నులైనారని ఆయన అన్నారు.

సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమీకో తమ ఆహ్వానాన్ని గురించి న్యూయార్క్‌లో జ్ఞప్తికి తెచ్చారని అయితే పార్లమెంటు సమావేశానికి హాజరు కావాలన్న తొందరలో తాను మాస్కోలో ఆగలేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

## పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ కమిటీ రద్దుకు యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షునికి కార్యవర్గానికి మధ్య ఏర్పడిన తీవ్రమైన విభేదాల దృష్ట్యా ఒక అడ్‌హాక్ కమిటీని నియమించ కంతోపాటు వివిధ అవకాశాలను గురించి కాంగ్రెసు అధిష్ఠాన వర్గంపరిశీలించుతున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వర్కింగ్ కమిటీతో సహకరించడం లేదని ఎ. ఐ. సి. కి అనేక ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నిశితంగా విమర్శించుకున్నాడని కూడ ఆరోపించబడింది.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సరైన నిర్ణయం తీసుకోబోయేముందు ప్రదేశ్ కాంగ్రెసు స్థితిగతులన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించగలదని తెలుస్తున్నది ప్రదేశ్ కాంగ్రెసుకార్యవర్గాన్ని, ముఖ్యమంత్రిని ఈవిషయంలో సంప్రతించడం జరుగుతుందని తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు సమస్యలు పరిష్కరించడానికి ఏదోఒకమార్గాన్ని చేపట్టవలసి ఉంటుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నిర్మలేందు దే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామ్‌రాజ్‌ను కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసులో ఉన్న విభేదాలను గురించి వివరించారు. శ్రీ నిర్మలేందు దే శ్రీ కామ్‌రాజ్‌ను కలుసుకోవడం యిదిరెండవసారి. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తీవ్రమైన కాంగ్రెసు వ్యతిరేక విధానాలను అనుసరించుకున్నాడని కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని ఆయన కామ్‌రాజ్‌కు నిన్న అందజేశారు.

## "కామన్‌వెల్త్ విచ్ఛిత్తి జరగదు"

### లార్డ్ బ్రాక్వే అభిభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — ఇండియా ప్రభుత్వ ఆహ్వానంపై మన దేశాన్ని సందర్శిస్తున్న లార్డ్ పెన్నర్ బ్రాక్వే నే డిక్కడ మాట్లాడుతూ ప్రస్తుతం కామన్‌వెల్త్ కొన్ని ప్రతిష్టంభనలను ఎదుర్కొంటున్నప్పటికి అది మనగలదని అన్నారు.

ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ విద్యార్థులను నుద్దేశించి ప్రసంగిస్తూ అరబ్ దేశాలలోనూ, ఇండియాలోనూ కామన్‌వెల్త్ ఎదుర్కొంటున్న సమస్యలు దాన్ని విచ్ఛిన్నం చేసేంతటి బలవత్తరమైనవి కావని ఆయన అన్నారు.

ఎప్పుడన్నా కామన్‌వెల్త్‌విచ్ఛిత్తి జరిగితే అణుయుద్ధంవల్ల జరగగలదని, అయితే అణుయుద్ధం సంభవమని తాను భావించడంలేదని లార్డ్ బ్రాక్వే అన్నారు.

## మైసూరుకు ధాన్యం అక్రమ రవాణా

### ఆంధ్రనుంచి జరుగుతున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్లారి, డిసెంబర్ 23—నిత్యం, ధాన్యం రేట్లు ఆంధ్రప్రదేశ్‌లో కంటె మైసూరులో రెట్టింపు ఉండడం వల్ల కొంతమంది చీకటి వ్యాపారస్తులు లారీలకొలది సరకును అనంతపురం జిల్లా సరిహద్దుల నుంచి బళ్లారికి దొంగరవాణ సాగిస్తున్నట్టు తెలియవచ్చినది. సరిహద్దులలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనకుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార సమస్యను తీవ్రంగా ఎదుర్కొన వలసి వస్తుందని భావిస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్ సాంకేతిక సలహా సంఘం నుంచి క్విలన్ జిల్లాలోని కళ్ళడ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్టు తిరువేంద్రం వార్త.

## పాకిస్తాన్ చే అణు విచ్ఛేదన

### విజయవంతంగా జరిగినట్టు ప్రకటన

కరాచీ, డిసెంబర్ 22—ఇస్లామాబాద్‌లోని అణుశక్తి రియాక్టర్‌లోతమ శాస్త్రజ్ఞులు అణువును జయప్రదంగా విచ్ఛేదించగలిగినట్టు పాకిస్తాన్ అణుశక్తి సంఘం నేడు ప్రకటించింది.

ఈ విచ్ఛేదనప్రక్రియ నిన్న రాత్రి ఏడు గంటల ప్రాంతంలో జరిగిందని, ఈ విజయంలో పాకిస్తాన్ అణుయుగంలో ప్రవేశించినట్టేనని ఈ సంఘం పేర్కొంది.

## జయపూర్ కాంగ్రెస్ మహాసభలు

### తేదీమార్పు విషయమై కామరాజ్‌తో సుభాడియా చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ యం. యల్. సుఖాడియా రేపు యిక్కడకు వస్తారు. జయపూర్ కాంగ్రెస్ మహాసభలకు సంబంధించిన తేదీలలో మార్పులకు గల అవకాశాలను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో ఆయన చర్చిస్తారు.

కొందరు కాంగ్రెసువ్యక్తులు ఈతేదీలను మార్చవలసిందిగా సూచించినట్టు శ్రీకామరాజ్ నిన్న చెప్పారు.

ఈ తేదీలలో ఏదైనా మార్పు అవసరమైతే మరొక తేదీ నిర్ణయించాలేగాని సభలను వాయిదా వేయరాదని రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ అభిప్రాయపడుతున్నది. ప్రధాన మంత్రి తాష్కెంట్, వాషింగ్టన్ పర్యటనల అనంతరం ఫిబ్రవరి 14 న ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశానికి ముందు ఏదో ఒక తేదీ నిర్ణయించబడ వచ్చునని తెలుస్తుంది.

## పెద్దాపురం హైడ్రో ఎలెక్ట్రిక్ సబ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం

### శ్రీ నరసింగరావుచే

రాజమండ్రి, డిసెంబర్ 22—ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోఉన్న పెద్దాపురంలో 132 కే.వోల్ట్ల హైడ్రో ఎలెక్ట్రిక్ సబ్‌స్టేషన్ ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డ్ చైర్మన్ శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేశారు.

ఆరున్నర లక్షల రూపాయల ఖర్చుతో ఈ సబ్‌స్టేషన్ నిర్మించబడింది.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ పారిశ్రామిక గృహావసరాలకు విద్యుచ్ఛక్తిని మితంగా వాడుకోవాలని, తద్వారా 20 శాతం విద్యుచ్ఛక్తికొత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

ఆహార పరిస్థితుల దృష్ట్యా రైస్‌మిల్లులను విద్యుచ్ఛక్తి కోతకు గురికాకుండా చూడాలని చేసిన సూచనను బోర్డు పరిశీలించుతుందని ఆయన అన్నారు. పంచదార ఫ్యాక్టరీలకు మాత్రం కోతలేకుండా చేయడం సాధ్యం కాదని శ్రీ నరసింగరావు అన్నారు.

## కడపజిల్లా గెజిట్

### త్వరలో ప్రజలకు లభించగలదని శ్రీ శంకర నారాయణ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23— 700 లపేజీలుగల కడపజిల్లా గెజిట్ తయారుచేయడం పూర్తి అయిందని ఢిల్లీ ఆమోద ముద్ర లభించిన వెంటనే ప్రజలకు లభిస్తుందని ప్రభుత్వ ఎడిటర్ శ్రీ శంకరనారాయణ చెప్పారు.

అనంతపురం జిల్లా గెజిట్ కూడా దాదాపు సిద్ధమైందని జనవరి ఆఖరుకు ఢిల్లీ పంపుతామని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

కర్నూలు, గుంటూరు, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు కూడా తయారుచేస్తారు.

ప్రతి సంవత్సరం రెండు జిల్లాల గెజిట్‌లను రూపొందించగలమన్న విశ్వాసం ఆయనకు కలిగింది.

ప్రతి జిల్లాలోను సమర్థుడైన ఒక ప్రతినిధిని ఏర్పాటు చేయడంవల్ల ఆ జిల్లాకు సంబంధించిన వివరాలను సేకరించడానికి వీలుగావుంటుందని ప్రభుత్వానికి వ్రాసినట్టుగా చెప్పారు.

# తాష్కెంట్ చర్చలపట్ల బ్రిటిష్ ప్రభుత్వం ఆసక్తి

లండన్, డిసెంబర్ 23—

ఇండో-పాక్ ఘర్షణ విషయంలో రష్యాప్రదర్శిస్తున్న ఆసక్తి, జనవరి 4 వ తేదీనుంచి శ్రీ శాస్త్రి-అయూబ్‌ఖాన్‌ల మధ్య చర్చలు జరుగనుండడం తనకు హర్షాన్ని కల్గిస్తున్నాయని బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి ఆర్థర్ బాటమ్లీ నిన్నరాత్రి కామన్సు సభలో పేర్కొన్నారు

కన్సర్వేటివ్ సభ్యుడు జాన్ టిర్నీ ప్రారంభించిన చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో బాటమ్లీ ప్రసంగిస్తూ సేనలఉపసంహరణ ఏర్పాట్లపై ఒప్పందంకుదిరి ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మామూలు సంబంధాలు తిరిగి ఏర్పడితే అది పెద్ద విజయమే కాగలదని అన్నారు.

ఈ చర్చను ప్రారంభించిన టిర్నీ ఇటీవల ఇండియాలో ఎర్పటించిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గ సభ్యులలో ఒకరు.

ఇండియా, పాకిస్తాన్‌లలోని పరిస్థితులపై పెర్నీ సుదీర్ఘమైన ప్రకటన ఒకదానినిచేసి ఉభయదేశాల సైన్యాలను సుదూరంలో వుంచి, తిరిగి పోరాటం చెలరేగకుండా వుండడానికి కామన్వెల్తు సైనిక దళాన్ని ఏర్పరచాలని అన్నారు.

సోరాటకాలంలోనూ, ఆ తరువాతకూడా నౌకాయానాలపైన, విదేశీ వాణిజ్యంపైన, ఆస్తులపైన తాము గైకొన్న చర్యల పలితంగా తమ తమ దేశాలకు సంభవించిన నష్టాన్ని ఉభయదేశాలు గుర్తించి, పరిస్థితిని సర్దుబాటు చేసుకొనగలనని తాను ఆశిస్తున్నామని బాటమ్లీ పేర్కొన్నారు. ఉభయదేశాలు సహనాన్ని, నిగ్రహాన్ని ప్రదర్శిస్తే ఉపఖండంలో శాంతి సుస్థిరతలను తిరిగి సాధించడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసి, ఇటువంటి వాతావరణం ఏర్పడితే ఉభయదేశాలు తమ దృష్టిని ఆర్థిక సమస్యలపై కేంద్రీకరించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

## పాట్నా సమీపంలో రైలు ప్రమాదం

పాట్నా, డిసెంబర్ 23— జెమ్‌షెడ్‌పూర్‌నుంచి పాట్నా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోగల భక్తియార్‌పూర్ జంక్షన్‌వద్ద నేటి ఉదయం స్వల్పప్రమాదం సంభవించి ఒక బోగీ పట్టాలుతొలగిందని తూర్పురైల్వేఅధికారులు ప్రకటించారు.

ఈ ప్రమాదంవల్ల యెట్టినష్టాలు సంభవించలేదని సరాసరి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలుగలేదని రైల్వేవర్గాలవారు తెలియజేశారు.

ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నది.

## శాస్త్రి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

చైనా సిద్ధంకావలసివుంటుందని హెచ్చరించారు.

ఎప్పుడు చర్చలు జరపడానికైనా తాను భయపడబోనని, అయితే మనలోవర్చలకు వచ్చేవారిలో హృదయపరివర్తనం, చిత్తశుద్ధి అవసరమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుత సమస్యకువస్తే పాకిస్తాన్ ఒకవంక యుద్ధ విరమణను ఉల్లంఘిస్తూ, ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ, చైనాతో లాలూచీ పడుతూనే పేరొకవంక శాంతి వచనాలను పలుకుతున్నదని, అయినా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు నెలకొంటే అది ఇండియాకు హర్షదాయకంకాగలదని ప్రధాని అన్నారు.

తన రంగూన్ యాత్రవల్ల ఇండో-బర్మా సంబంధాలకు బలపడగలవని, బర్మాలోని భారత సంతతివారి భవితవ్యంవంటి సమస్యలు కొన్నివున్నా, ఈ సమస్యను పరిష్కరించుకొనడానికి ఉభయదేశాలు ఏదోవిధంగా తగు మార్గాన్ని అన్వేషించగలవని తాను విశ్వసిస్తున్నానని ప్రధాని అన్నారు.

బర్మాకూడా మనవలెనే అలీన విధానంలో విశ్వాసంవున్న దేశమని, ఒక నూతన సామాజిక వ్యవస్థను సృష్టించుకొనడానికి ఈ దేశం కృషిచేస్తున్నదని ప్రధాని ప్రశంసించారు.

దేశ స్వాతంత్ర్య సాధనకు స్వర్గీయ నేతాజీ సుభాస్ చంద్రబోస్ చేసిన కృషిని ఆయన ప్రశంసించి, త్యాగమయమైన ఆయన చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించబడగలదని ప్రధాని అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 22— కేరళ రాష్ట్రంలో వర్యటించేనిమిత్తం ఇద్దరు సభ్యులు గల సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి నిన్న ఇక్కడకు వచ్చింది.

## అపరాల షాపునుంచి మూడు వేల రూపాయల చోరి

### హైదరాబాద్‌లో ఒకని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23— హైదరాబాద్‌లో ముక్త్యార్‌గంజ్‌లో ఒక అపరాల దుకాణం నుంచి డబ్బును లూటీ చేద్దామని షోలాపూరుకు చెందిన ఒక ముఠా ప్రయత్నాన్ని నిన్న ఆదుకాణపు యజమాని భగ్నపరచాడు. ఈ ముఠాలో ఏడుగురు వ్యక్తులున్నారు. ముఠాలో ఒకణ్ణి నగర పోలీసులకు స్వాధీనం చేశాడు. నగర పోలీసులు నిందితుణ్ణి సిటీమేజస్ట్రేట్ ముందు హాజరుపరచారు. మిగతా అరుగురు కొరకు గాలింపు జరుగుతోంది.

పోలీసుల కథనంప్రకారం ఈ గూండాలు నిన్న హైదరాబాద్‌కువచ్చినట్టు తెలుస్తున్నది. వారు ముక్త్యార్‌గంజ్ అపరాల షాపుకు వెళ్ళారు. వారిలోముగ్గురు షాపు యజమానిని మాటలలో దింపి దరవరలను గురించి ప్రశ్నించుతున్నారు. మిగతావారు మూడు వేల రూపాయల విలువగల కరెన్సీనోట్లతో పారిపోయారు. షాపు యజమాని కేకలు పెడుతూ ఆ ముఠాలో ఒకణ్ణి పట్టుకొని పోలీసులకు అప్పగించాడు.

## దొమ్మరవాగు ప్రాజెక్టుకు ఏడు లక్షలకుపైగా మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23— ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు తాలూకా పొన్నారం గ్రామ సమీపంలో దొమ్మరవాగు ప్రాజెక్టు నిర్మాణానికి 7,23,000 లరూపాయల వ్యయాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది.

## ఉథాంట్‌తో నిమ్మో భేటి

న్యూయార్క్, డిసెంబర్ 23 — ఇండియా, పాకిస్తాన్‌లలోని ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందాల సీనియర్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ నిమ్మో నిన్నకూడా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో చర్చలు జరిపారు.

భారత ఉపఖండానికి బయలుదేరబోయే ముందు ఇంకా కొన్నాళ్ళపాటు ఆయన న్యూయార్క్‌లో వుండగలరని భావిస్తున్నారు.

## శ్రీ స్వర్ణసింగ్ మాస్కో ఆగమనం

మాస్కో, డిసెంబర్ 23— ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ సోవియెట్ ప్రభుత్వం ఆహ్వానంపై నే డిక్కడకు వచ్చినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

## మద్రాసు సమీపంలో అణుశక్తి కర్మాగారం

మద్రాసు, డిసెంబరు 23— ఇక్కడకు 23 మైళ్లు దక్షిణంగా కల్పాకంవద్ద 60 కోట్ల రూపాయలతో నెలకొల్పనున్న అణుశక్తి కర్మాగారానికి సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

అణుశక్తి సంఘం అధ్యక్షులు శ్రీ హెచ్. జె. భాభా మొన్న స్థలాన్ని పరిశీలించారు.

## నేపాల్‌కు అస్సాం సాంస్కృతిక ప్రతినిధివర్గం ఆగమనం

ఐట్మండూ, డిసెంబరు 23—నేపాల్‌లో వారంరోజులపాటు పర్యటించడానికై అస్సాంరాష్ట్రానికి చెందిన 34మందిసభ్యులు గల సాంస్కృతిక ప్రతినిధివర్గం మొన్న ఇక్కడకు వచ్చింది.

## వియత్నామ్‌లో కాల్పుల విరమణ

### క్రిస్మస్ పండుగ సందర్భంలో

సైగాన్, డిసెంబర్ 23— క్రిస్మస్ పండుగ సందర్భంలో మొత్తం 30 గంటల కాలం కాల్పులు విరమించాలని అమెరికన్, దక్షిణ వియత్నాం సైనికాధికారులు తమ సైనికదళాలకు నేడు ఆదేశాలు పంపారు

క్రిస్మస్ పండుగ సందర్భంగా కాల్పులను తాత్కాలికంగా విరమించాలని విషత్కాంగ్ దళం చేసిన ప్రతిపాదనపై అమెరికా నుంచి తగిన సమాధానం విషయంలో ఉహాగానాలకు తావులేకుండా పోయింది

కాల్పుల విరమణ ఉత్తర్వును దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సైనిక దళాల అధికారి జనరల్ విలియమ్ వెస్ట్ మోర్‌లాండ్ సైగాన్ సైనిక దళాల అధినాయక జనరల్ లిన్ డాంగ్ పీన్‌లు నేడు జారీ చేశారు

ఆ ఉత్తర్వు నెల 24 వ తేదీన ఆరు గంటల నుంచి 27 వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో వుంటుంది.

శత్రువులు దాడి చేస్తే తప్ప తమ దళాలు కాల్పులు జరపరాదని పై ఉత్తర్వులో పేర్కొన్నారు.

### పోప్ పాల్ కానుక

పారిస్, డిసెంబర్ 23— క్రిస్మస్ పండుగ సందర్భంలో ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లలో యుద్ధ బాధితుల సహాయార్థం పోప్ పాల్ లక్ష డాలర్లను కానుకగా పంపినట్టు నే డిక్కడ ప్రకటించబడింది.

## భారతీయ నౌకలకు నష్టపరిహారం

### భద్రతాసంఘానికి ఢిల్లీ లేఖ

న్యూయార్క్, డిసెంబర్ 23 — ఇటీవల జరిగిన పోరాటంలో పాకిస్తాన్ స్వాధీనం చేసుకొన్న భారతీయ నౌకలకు, ఇండియాకు తీసుకొని వస్తున్న సరకుకు పూర్తి నష్టపరిహారం చెల్లించ వలసిందిగా అడిగే హక్కు తమకు కలదని భారతదేశం మొన్న భద్రతా సంఘానికి స్పష్టం చేసింది.

పాకిస్తాన్ అధికారులు ఏర్పాటు చేసే న్యాయస్థానం నిర్ణయాలను గాని ఉత్తర్వులను గాని ఇండియా గుర్తించబోదని భద్రతా సంఘానికి భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి అందజేసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రసిద్ధ తంజావూరు కాంగ్రెసువాది శ్రీ టి. కె. శ్రీనివాస అయ్యర్ తన 66 వ యేట డిసెంబర్ 22 వతేది ఉదయం నిర్యాణము చెందారు.

# చైనా దురాక్రమణవల్ల ఆసియాలో శాంతికి ముప్పు

## టోక్యోలో జరిగిన పార్లమెంటరీ సభ ఆందోళన: శ్రీ వెంకటసుబ్బయ్య వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

ఆసియన్ పార్లమెంటేరియన్ యూనియన్ జనరల్ అసెంబ్లీ సమావేశంలో చైనా, పాకిస్తాన్‌లతో గల వివాదంలో ఇండియాకు మద్దతు కానవచ్చినదని ఆ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధి శ్రీ పి. వెంకటసుబ్బయ్య నే డిక్కడ చెప్పారు.

ఆ సమావేశంలో ఇండియా వాదనను తాను మరొక ప్రతినిధి శ్రీ డి ఉపమన్యు వివరించాడని ఆయన అన్నారు.

ఈ నెలారంభంలో టోక్యోలో జరిగిన ఈ సమావేశానికి మలేసియా దక్షిణకొరియా, లావోస్, జపాన్ ఫిలిప్పీన్స్, థాయిలెండ్, ఇండియా, బర్మాలకు హాజరయినవి. దక్షిణవియత్నాం పరిశీలకులను పంపినది. పాకిస్తాన్ సమావేశంలో పాల్గొనలేదు.

ఇండియా, పాకిస్తాన్ వివాదంలో ఢిల్లీ వైఖరిని అధిక దేశాలు సమర్థించాయి. కాని పాకిస్తాన్ ఇండియా తీర్మానం చేయడానికి అసెంబ్లీ ఆమోదించలేదని ఆయన అన్నారు. ఇండో - పాకిస్తాన్ వివాదం శాంతియుత పరిష్కారం కావాలని కోరుతూ రాజకీయ సంఘం ఒక తీర్మానం చేసినట్టు ఆయన అన్నారు.

కమ్యూనిస్టు దురాక్రమణవల్ల ఆసియాలో శాంతికి తీవ్ర ప్రమాదం ఏర్పడినదన్న అభిప్రాయాన్ని ఈ మహాసభ గుర్తించినదని ఆయన అన్నారు. వియత్నాం, ఇండియాలపై చైనా దురాక్రమణ ఆసియాకు సవాలుగా పరిణమించినదని ఈ మహాసభ భావించినట్టు శ్రీవెంకటసుబ్బయ్య తెలిపారు.

ఇండియా, వియత్నామ్‌లలోచైనాదురాక్రమణను ఖండించడంలో ఇండియా అభిప్రాయాన్ని అసెంబ్లీ ఆమోదించినదని ఆయన అన్నారు.

ఆసియన్ పార్లమెంటరీ యూనియన్ సమావేశ కార్యక్రమాలపై ప్రధాని శాస్త్రి, స్పీకర్ హుకుంసింగ్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌లకు నివేదిక సమర్పించగలనని శ్రీ వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

మైసూరునుంచి నల్లలిఅయ్యా విద్యుచ్ఛక్తిని వినియోగించే పరిశ్రమలపై వంద శాతం సర్‌ఛార్జి విధించడానికి కేరళ ఎలెక్ట్రిసిటీ బోర్డు నిశ్చయించినట్టు తిరువేంద్రం వార్త.

## శాస్త్రి, నెవిన్‌ల సంయుక్త ప్రకటన

(1 ఏ పేజీ తరువాయి)

నెవిన్ గుర్తిస్తూ తమ ప్రజలకు సంతోషప్రదమైన భవిష్యత్తును సృష్టించడమే తమ రెండు దేశాల లక్ష్యమని పేర్కొన్నారు.

సోషలిజం ప్రాతిపదికగా తమ తమ ఆర్థిక, సాంఘిక కార్యక్రమాల అభివృద్ధి కార్యక్రమాలలో గడించిన అనుభవం రెండు దేశాలకు ప్రయోజనకారి కాగలదని వారు పేర్కొన్నారు.

రెండు దేశాలమధ్య వాణిజ్యాన్ని విస్తరింపజేయడానికి అపారమైన అవకాశాలు కలవని నాయకులిరువురూ పేర్కొంటూ, ఈ అవకాశాలను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకొనాలని అంగీకరించారు.

### బర్మాలోని భారతీయులు

బర్మాలో నిర్మిస్తున్న నూతన సాంఘిక వ్యవస్థ ప్రజాస్వామ్యాత్మకమైన పాత్ర నిర్వహించగల విదేశీయులకు బర్మా పౌరులుగా నివసించడానికి తగు సౌకర్యాలు కల్పించగలమని ప్రధాని శాస్త్రికి జనరల్ నెవిన్ తిరిగి హామీ నిచ్చారు. సుహృద్భావం, పరస్పర అవగాహనవల్ల వీన్ని ఎక్కువ చిక్కులులేకుండా సాధించగలమన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

### అంతర్జాతీయ వ్యవహారాలు

ప్రపంచశాంతికి, అంతర్జాతీయ అవగాహనకు కృషిచేయగలమని ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు. అలీన, శాంతియుత సహజీవన విధానాలపట్ల కూడా వారు తమ అచంచల విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. అన్ని సమస్యలను బలప్రయోగానికి దిగకుండా శాంతియుతంగా పరిష్కరించుకొనగలమన్న విశ్వాసాన్నికూడా శాస్త్రి, నెవిన్‌లు పునరుద్ఘాటించారు.

### నిరాయుధీకరణ

ప్రపంచ నిరాయుధీకరణ సభను జరపాలన్న సమితి జనరల్ అసెంబ్లీ ఇటీవల చేసిన నిర్ణయం పట్ల రెండు దేశాల నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఇది సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ సాధించడానికి ఈ మహాసభ తోడ్పడగలదన్న విశ్వాసాన్ని వారు వెలిబుచ్చారు.

అంతర్జాతీయ శాంతి, భద్రతలను కాపాడడానికి, దేశాలమధ్య సదవగాహనకు, సహకారాన్ని పెంపొందించడానికి సమితి సమర్థమైనట్టిదిగా సమితి అభివృద్ధి చెందాలని వారు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ అభిప్రాయాలను ప్రతిబింబించడానికి వీలుగా ప్రపంచ సంస్థలో అవసరమైన మార్పులు చేయవలసిన ఆవశ్యకతను నాయకులిరువురూ గుర్తించారు.

### ఆగ్నేయాసియాలో తీవ్ర పరిస్థితి

ఆగ్నేయాసియాలో పరిస్థితి నానాటికి అధ్వాన్నమౌతుండడంపట్ల శాస్త్రి, నెవిన్‌లు ఆందోళన వెలిబుచ్చారు. ఈపరిస్థితి అభివృద్ధి చెందుతున్నదేశాల ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా వున్నదని వారు పేర్కొన్నారు.

### రొడీషియా

రొడీషియా బ్రిటిష్ ప్రభుత్వం వలసలవని నాయకులిరువురూ అంగీకరిస్తూ, జనరల్ అసెంబ్లీలో తీర్మానాలను సమర్థంగా అమలుజరపడానికి త్వరితగతిని చర్యలు తీసుకొనవలసిన బాధ్యత బ్రిటిష్ ప్రభుత్వానికి కలదని వారు పేర్కొన్నారు.

రొడీషియాలో అధిక సంఖ్యాకుల అభిప్రాయాలను గౌరవించాలని వారు పేర్కొన్నారు.

### ఇండియా పర్యటనకు నెవిన్ సమ్మతి

ఇండియా సందర్శించవలసిందిగా ప్రధాని శాస్త్రి ఆహ్వానించినందుకు జనరల్ నెవిన్ శాస్త్రికి కృతజ్ఞత తెలియజేశారు.

బర్మా సందర్శించినందుకు భారత ప్రధానికి బర్మా ప్రభుత్వం తరపున, ప్రజల తరపున నెవిన్ కృతజ్ఞత తెలిపారు.

# ఇండియా, బర్మాలమధ్య ఇతోధిక సాన్నిహిత్యం

## జనరల్ నెవిన్‌తో చర్చల ఫలితంగా సాధ్యమైనదని ప్రధాని శాస్త్రి అభిభాషణ

కలకత్తా, డిసెంబర్ 23—

రంగూన్‌లో జనరల్ నెవి

# పశ్చిమ గోదావరి జిల్లా మెట్టప్రాంతం దుస్థితి

## త్రాగే నీరు సయితం లేక ప్రజల బాధలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, డిసెంబర్ 20 —

పశ్చిమగోదావరి జిల్లా మెట్టప్రాంతాలలో తినడానికి తిండి, త్రాగేందుకు నీరు, చేసేందుకు పనులు లేక రైతులు, కూలీలు కుంగిపోతున్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి.కె.డి.వి. సత్యనారాయణరాజు మెట్ట ప్రాంతాలలోని పరిస్థితులు స్వయంగా చూడడానికి ఇటీవల పాత్రికేయుల పర్యటన ఏర్పాటుచేశారు. వారు తమ పర్యటనలో చింతలపూడి, పోలవరం, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, నిడదవోలు, నల్లజర్ల, గోపాలపురం, భీమడోలు సమితులలోని పరిస్థితులు తిలకించారు.

చింతలపూడి తాలూకాలోని గ్రామాల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉన్నది. వరి, వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి ఇప్పుడు జొన్న, పొగాకు, మిర్చి పంటలకు ఎరువు లవసరం. ప్రస్తుతం 113 టన్నుల యూరియా ఉన్నది. ఈ పంటలకు ఎనిమిది వందల టన్నుల అమోనియా సల్ఫేట్ అవసరం. కాని, ఆహారపంటలకు మినహా వాణిజ్య పంటలకు ఇవ్వరాదనే ప్రభుత్వ కొత్తనిబంధనలవలన ఉన్న ఎరువులు రైతులకు ఇవ్వడానికి వీలులేకుండాపోయింది. పోతుమూడలో ఆరువందల ఎకరాలలో వరి వేస్తే చేతికి దక్కిన పంట 80 బస్తాలు. చెరువులో నీరులేదు. పొలాలన్నీ బీళ్ళుగా పడివున్నాయి. ఇదే పరిస్థితి ఆ ప్రాంతంలో 20 గ్రామాలలో ఉన్నది.

కొయ్యలగూడెం సమితిలోని 37 గ్రామాలకు వార్వాలపై ఆధారపడ్డ మైనర్ ఇరిగేషన్ చెరువులు ప్రవాహజలధారాలు. కాని ఈ సీజన్ అంతా కలిసిన ఇక్కడ వర్షాలు అయిదు నుంచి పది అంగుళాలకు మించి పడలేదు. దీనితో చెరువులు ఎండిపోయి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సమితిలో ప్రతి ఏటా 22 వేల ఎకరాలకుపైగా సేద్యం చేసేవారు. ఈ ఏడు పదివేల ఎకరాలు మాత్రమే సాగయింది. మిగిలిన 10, 11 వేల ఎకరాలలో చాలా ఆలస్యంగా ఆగస్టు చివరివారంలో నాట్లు వేశారు. 12 వందల ఎకరాలకు పైగా నాట్లు వేయకుండానే వృథాగా మిగిలిపోయింది. సకాలంలో నాట్లు వేసిన చేలలో నీరులేక 50 శాతం పంట పూర్తిగా పోయింది.

పోలవరం డైరిబల్ డెవలప్‌మెంట్ బ్లాక్‌లో సాధారణంగా 40 అంగుళాల వర్షపాతముండేది. ఈ ఏడు 22 అంగుళాలు మాత్రమే వుంది. వాతావరణం అనుకూల పరిస్థితులవల్ల నాట్లుకూడా బాగా ఆలస్యమయాయి. గత ఏడాదికంటే ఈఏడు మొత్తంమీద 75 శాతం వరకు పంట నష్టపోయింది.

గోపాలపురం పంచాయతీ సమితి పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది. ఈ సమితి ఏరియాలో మొత్తం సాగుబడిభూమి 25,701 ఎకరాలలోను 7,260 ఎకరాలు మాత్రమే సకాలంలో నాట్లు వేశారు. నాట్లు వేసిన చేలలో కూడ సాధారణంగా 14 బస్తాలు వంటేపంట ఈ ఏడాది కొన్ని గ్రామాలలో అయితే బస్తాలకు మించలేదు. మరికొన్ని గ్రామాలలో ముఖ్యంగా గజ్జారం వంటిచోట్ల మనుషులకు, పశువులకు త్రాగేందుకు నీరు కూడ కరవై జనం కటకటలాడిపోతున్నారు. పశుగ్రాసం కూడ కరవైపోయింది.

బుట్టాయగూడెం పంచాయతీ సమితి 26 వేల జనాభాలో సగంమంది గిరిజనులే 170 మూతులు, 221 అయిల్ ఇంజన్లు ఉన్నాయి. నిరుపేదలైన ఈ గిరిజన రైతులకు ఖరీఫ్ పంట పోవడం తట్టుకోలేని దెబ్బ. సీజన్ సరిగాలేక పురుగుపట్టి. ఈ ఏడు నువ్వుపంట కూడా తుడిచిపెట్టుకపోయింది. అంతేగాక దాదాపు ఏడువందల ఎకరాలలోను నువ్వుపైరు అసలు వేయకుండానే మిగిలిపోయింది. అలాగే 1,260 ఎకరాలలో జొన్న, 1,150 ఎకరాలలో సజ్జ, 330 ఎకరాలలో పొగాకు, మరి వంద ఎకరాలలో మిర్చి అసలు పైరు వేయకుండానే వదిలివేయవలసి వచ్చింది. వేసిన పైరుకూడ పూర్తిగా దెబ్బతిన్నది.

నల్లజర్ల పంచాయతీ సమితిలో మూడు వంతులు మెట్టప్రాంతమే. ఈ ఏడు మెట్టప్రాంతాలలో సుమారు 17 వేల ఎకరాలపైగా అసలు నాట్లు వేయడమే జరగలేదు. సాగయిన భూములలో కూడ పావలా వంతు పంట అయినా రైతు చేతికి అందలేదు. వేరుశనగ, నువ్వు, జొన్న, వంగ, కంది, మిర్చి మొదలైన మెట్టపైర్లు కూడా పూర్తిగా పాడయిపోయి రైతుకు తీరని అపకారం తగిలింది. ముఖ్యంగా ఈ ప్రాంతాలవారు తిండిగింజలతోపాటు త్రాగేనీరు, పశుగ్రాసంకూడ కరవై ఆందోళన చెందుతున్నారు.

నిడదవోలు, భీమడోలు మొదలైన సమితులు ఇందుకు భిన్నంగా లేవు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం తక్షణం కదిలి ఈ ప్రాంతాల ప్రజల సహాయంకోసం చేయదగు గరిష్ఠ సహాయమంతా చేయవలెనని ఈ ప్రాంతాల అధికారులు, అనధికారులు, సామాన్యులు వాంఛిస్తున్నారు.

---

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప డిసెంబర్ 19వ తేదీన మాట్లాడుతూ సహకారోద్యమం సక్రమ పద్ధతులలో పురోభివృద్ధి చెందడానికి అన్ని విధాల ప్రోత్సాహమివ్వడం అవసరమని చెప్పినట్టు మైసూరునుంచి వార్త.

## మత్స్యకారులకు షెడ్యూల్డ్ సదుపాయాలు

### సూర్యారావుపేటలో అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 20— ఈ నెల 16 వ తేదీ ఉదయం శ్రీ గరికిన సత్తిరాజు అధ్యక్షతన సూర్యారావుపేట మత్స్య పారిశ్రామిక యువజన కాంగ్రెస్ మహాసభ జరిగినది. సదస్యులకు శ్రీ గరికిన అమ్మోరు స్వాగతం చెప్పారు. తూర్పు గోదావరిజిల్లా మత్స్య పారిశ్రామిక కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లాడి స్వామి సభను ప్రారంభిస్తూ, వెనుకబడివున్న మత్స్య పారిశ్రామికులకు షెడ్యూల్డ్ సదుపాయాలనైనా కలిగించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామానికి రహదారి సౌకర్యాలకల్పనకు తమ్మవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ అల్లి సత్తిరాజు హామీయిచ్చారు. సభలో శ్రీయుతులు గుత్తుల రామశివయ్య, బందన వీర్రాజు, దొంకా వెంకట్రాజు ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ తాడి కొండలరావు వందన సమర్పణ చేశారు.

నూతన కార్యనిర్వాహకవర్గానికి ఈక్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయారు: అధ్యక్షులు శ్రీ గరికిన అమ్మోరు, ఉపాధ్యక్షులు: శ్రీ దాసరి ధనరాజు, కార్యదర్శి: శ్రీ తాడి కొండలరావు, సహాయ కార్యదర్శి: శ్రీ కోగి అప్పారావు, కోశాధికారి: శ్రీ బొక్కా రాంబాయి.

## కాకినాడలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జయంతి

కాకినాడ, డిసెంబర్ 20— ఇటీవల ఇక్కడి రామారావుపేట శ్రీరంగ భజన మందిరంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జయంతి జరిగినది. ఈ సందర్భంలో విద్వాన్ బులుసు వేంకటేశ్వరులు 12 రోజుల పాటు నిత్యం గణ్ణారసేవు శ్రీ స్వామి అవతారం, ఆయన మహత్త్వాల గురించి ప్రసంగించారు. తమ స్వీయరచన "శ్రీ సుబ్రహ్మణ్య వల్లీశ్వర శతకం" పఠించారు. చివరి రోజున శ్రీ దురిశెటి అప్పారావు శ్రీ వేంకటేశ్వరులకు అభినందనలు తెలియజేశారు.

## భీమవరంలో శ్రీమతి నరసమాంబ పఠనాలయం

### చతుర్థ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబర్ 20— స్థానిక తాడిమళ్ళ రామమందిరం, నరసమాంబ పఠనాలయం చతుర్థ వార్షికోత్సవం. శ్రీమతి నరసమాంబ 66 వ జయంతి 14 వ తేదీ సాయంత్రం జిల్లా అదిషనల్ జడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ప్రారంభంలో పండితులు వేదాశీస్సులు పఠించారు. శ్రీయుతులు మంగళంపల్లి సూర్యనారాయణ, దర్భా వెంకట శాస్త్రి, ముదపాక మల్లేశ్వరరావు పద్యాలు చదివారు. శ్రీ తాడిమళ్ళ జగన్నాథస్వామి స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ జగన్నాథస్వామి రచించిన "ఆత్మబోధ" అనే వేదాంత గ్రంథాన్ని శ్రీ వెంకటేశ్వరరావు ఆవిష్కరించి శ్రీ జగన్నాథస్వామి ఆధ్యాత్మిక సేవా కృషిని ప్రశంసించారు. శ్రీమతి జి. సత్యవతిదేవి, శ్రీ ఇ. లక్ష్మీనాథరావు ప్రసంగించారు, శ్రీ ముదునూరి రామరాజు వందన సమర్పణ చేశారు.

## అధికాహారోత్పత్తికి బృహత్ ప్రణాళిక

### తిరువూరు సమితిచే డాక్టర్ కె. ఎల్. రావుకు సమర్పణ

తిరువూరు, డిసెంబర్ 20— కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు 14వ తేదీన కృష్ణాజిల్లా తిరువూరు పంచాయతీసమితిలో వర్షాభావంవల్ల పంటలు పోయిన గ్రామాలు సందర్శించారు. గ్రామస్తులు, ముఖ్యంగా హరిజనులు మంత్రికి తమ కష్టాలు వివరించారు. సాయంత్రం తిరువూరులో కార్యకర్తల సమావేశం జరిగింది. శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ కె.పి.వి. రావు రావు సమితిలో ఇటీవల పరిస్థితిని శాశ్వతంగా నివారించి, అధికాహారోత్పత్తికి రూపొందించిన బృహత్ప్రణాళికను వివరించారు.

శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య ప్రసంగించారు. వివిధ గ్రామాల ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పించారు. డాక్టర్ రావు తమ ప్రసంగంలో సమితి సమగ్ర అభివృద్ధికి బృహత్ప్రణాళికను తాము శ్రద్ధగా పరిశీలించి తగు సహాయం చేయగలమని వాగ్దానం చేశారు. శ్రీ మారేపల్లి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

డాక్టర్ రావు వెంట జిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఎన్. రెడ్డి, ఆర్. డి. ఓ. శ్రీ కె. సత్యరాజు, విస్సన్నపేట సమితి అధ్యక్షులు శ్రీ బి. బి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ రావు విస్సన్నపేట సమితి గ్రామాలు సందర్శించి పంటల నష్టాలు పరిశీలించారు.

విజయవాడ బాప్టిస్టుపాలెంలో మొన్న అగ్నిప్రమాదం జరిగినప్పటి దృశ్యం

## గ్రంథాలయ నిర్వహణలో "సర్టిఫికెట్ కోర్స్"

### శిక్షణాలయం ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 20—

రాష్ట్రంలో గ్రంథాలయోద్యమం వ్యాప్తికి దోహదంచేసిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంవారు గ్రంథాలయాల నిర్వహణలో శిక్షణాలయాన్ని నెలకొల్పనున్నారు.

శిక్షణాలయంలో "గ్రంథాలయ శాస్త్ర విశారద" కోర్సు గరపుతారు. ఇందుకు పాఠ్య నిర్ణాయక సంఘాన్ని, పరీక్షల సంఘాన్ని, పాలకవర్గాన్ని ఎన్నుకొనడం జరిగినది. సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించాడానికి అనుమతించినందుకు మొన్న ప్రెసిడెంట్ శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమయిన గ్రంథాలయ సంఘం కార్యనిర్వహణ సమితి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించినది.

శిక్షణాలయానికి ప్రిన్సిపాల్‌గా శ్రీ పెలగా వెంకటప్పయ్యను, అధ్యాపకులుగా శ్రీయుతులు ఎం. వి. ఆర్. రావు, పాకూరి నాగభూషణం, గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, హరి అదిశేషువును నియమించారు. కోర్సు నిబంధనలు, పాఠ్య ప్రణాళికలు అమోదించారు.

సంఘం కార్య నిర్వహణ సమితి సభ్యులుగా శ్రీయుతులు హరి అదిశేషువు, అయ్యంకి వేంకటరమణయ్య, పురిపండా అప్పలస్వామి, ఎన్. పాండురంగారెడ్డిని ఎన్నుకొన్నారు. సమావేశానికి సభ్యులలో పాటు కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖరరావు, శ్రీ వణుమూరు వెంకటసుబ్బారావు, గోవిందరాజుల వెంకటేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

సంఘం 31వ మహాసభ వచ్చే ఫిబ్రవరి ఆరు నుంచి ఎనిమిదవ తేదీ వరకు జరపడానికి నిర్ణయించారు.

---

కాకినాడ, డిసెంబర్ 20— ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, కపిలేశ్వరపురం సమితి ప్రాంతాన్ని సందర్శించినప్పుడు 18,856 గ్రాముల బంగారాన్ని అక్కడి ప్రజలు బంగారు బాడ్జి రూపంలో పెట్టుబడి పెట్టారు.

## గుంటూరు పురపాలక సంఘం

### వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, డిసెంబర్ 20 — గుంటూరు పురపాలక సంఘంవారు 16వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్న శ్రీ శనక్కాయల అంకమ్మ అధ్యక్షతన మునిసిపల్ కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశం జరిపారు. కౌన్సిల్‌లో మూడు గంటల చర్చ అనంతరం 1964-65 సంవత్సరపు పరిపాలనా నివేదికను ఆమోదించారు.

గుంటూరు మునిసిపాలిటీ ఆదాయాభివృద్ధికి కొందరు సభ్యులు పన్నులు పెంచవలెనని సూచించారు. మరుగుదొడ్ల విషయంలో జరిగిన అక్రమాలను కొందరు విమర్శించారు. చర్చలో సభ్యులు శ్రీయుతులు రావెల సూర్యనారాయణ, జె. తిరుపతయ్య, ఎం. ఎ. సలామ్, పాశం వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు, లింగం ప్రభృతులు పాల్గొన్నారు.

## గురుజాల సమితి బడ్జెట్

గుంటూరు, డిసెంబర్ 20 — గుంటూరు జిల్లా గురజాల సమితి అధ్యక్షులు శ్రీ కె. రామదాసు సమితి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ 1966-67 సంవత్సరాలలో రు 11,75,780 లను సమితి క్రింద ఖర్చు పెట్టడం జరుగుతుందని అంచనా వేశారు. రు 120 వేలు రోడ్లుమీద రు. 45,500 లు చిన్న తరహా పరిశ్రమల మీద ఖర్చు జరుగుతుందని శ్రీ కె. రామదాసు అన్నారు. రు 41,250 లు సాంఘిక సంక్షేమ పథకాల మీద ఖర్చు జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రతి పల్లెకు పాఠశాల

### కైకలూరు సమితిలో కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కైకలూరు, డిసెంబర్ 20 — కృష్ణాజిల్లా కైకలూరు పంచాయతీ సమితివారు కోటకలిదిండి, పేటకలిదిండి, పడమటపాలెం, శీతారామపురం అగ్రహారం గ్రామాలలోనూతనంగా నిర్మించిన పాఠశాలల భవనాలకు కృష్ణాజిల్లా కోపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ బోలరపు నాగేశ్వరరావు చౌదరి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ కమ్మిలి అప్పారావు, సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకటనరసింహరాజు గతనెల 24 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. కలిదిండి కోపరేటివ్ సొసైటీవారు నిర్మించిన గిడ్డంగి భవనానికి కూడా ఆ రోజున మండపల్లి సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన కోటేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన సభకు కలిదిండి సర్పంచ్ శ్రీ నల్లగోపుల వెంకటరత్నం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బోలరపు నాగేశ్వరరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, కమ్మిలి అప్పారావు మాట్లాడుతూ, కైకలూరు సమితిలో విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను, ప్రతి పల్లెలోను పాఠశాలలను ఏర్పాటు గావించడంలో సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకటనరసింహరాజు, ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకటరత్నం కృషిని ప్రశంసించారు. ఒకేసారి ఒక పంచాయతీ పరిధి పల్లెలయందు పాఠశాల భవనాలు నిర్మించడం హర్షణీయమని వక్తలు ప్రశంసించారు.

కలిదిండి ప్రజలు రక్షణనిధికి రు. 121 సమర్పించారు.

## పెడనలో హైస్కూల్ అభివృద్ధికి కృషి

బందరు, డిసెంబర్ 20-బందరు తాలూకా పెడనలోని జిల్లాపరిషత్ జ్ఞానకోటయ్య హైస్కూల్ అభివృద్ధికి సమితి ప్రెసిడెంట్ శ్రీ బి. నిరంజనరావు అధ్యక్షతన మొన్న ఒక సమావేశం జరిగినది. హైస్కూల్‌కు ముఖ్యంగా ఆటలస్థలం ఏర్పాటుకు విరాళాలు ప్రకటించారు. శ్రీయుతులు బూరగడ్డ నిరంజనరావు తరపున 1116, పత్తిపాటి వెంకట్రామయ్య 250, అంకెం మంగయ్య 200, బట్ట కుమారస్వామి, నాగమ్మ 232. ఎర్రకస్తూరి కోటయ్య కోటేశ్వరరావు, చిట్టూరి మాధవరావు, దాసరి జగన్నాథరావు, మహమ్మద్ హుస్సేన్ జానీ, ఒరుదు సూర్యనారాయణ, పిచ్చుక చినహుశక్కి, బదారు సాంబశివరావు, గుంటుపల్లి వెంకటనారాయణ కంపెనీవారు ఒక్కొక్కరు 116 రూపాయల చొప్పున విరాళాలు ప్రకటించారు. అభివృద్ధి సంఘానికి అధ్యక్షులుగా శ్రీ బట్ట కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ నున్నాయల మందయ్య, కార్యదర్శిగా శ్రీ కారిచర్ల వెంకట సుబ్బారావు నాయుడు, మరి 12 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

## వరహాపురం

వరహాపురం, డిసెంబర్ 20— మాదుగుల పంచాయతీ సమితి వరహాపురంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి విశాఖ జిల్లా చైర్మన్ రాజా సాని సీతారామరాజు మూడవ తేదీ ఉదయంప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో రాత్రి శ్రీ దూర్వాసుల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రముఖ కళాకారులు శ్రీయుతులు జరుగుబిల్లి భాస్కర సత్యనారాయణ, పసుపులేటి హనుమంతరావు, వడలి గౌరీశ్వరస్వామిని సత్కరించారు. పిదప శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలివారు "కురుక్షేత్రం" నాటకం ప్రదర్శించారు. ఆహ్వానితులకు, నటులకు సర్పంచ్ శ్రీ కణుపూరి సుబ్బారావు విందుచేశారు.

---

బుచ్చుగుడేశాలలో పారిశ్రామిక రంగాల అభివృద్ధికి కొత్త సంస్థను ఏర్పాటుచేయడానికి బహ్యరాజ్యసమితి నిశ్చయించినట్టు న్యూయార్క్ వార్త.

## పల్లెలు : పట్టణాలు

కర్నూలు : గిద్దలూరు తాలూకాలో "లోక కార్యక్షేత్రాన్ని" రాష్ట్ర మద్యనిషేధ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సిహెచ్. రంగారెడ్డి మొన్న ప్రారంభించారు. సభలో జిల్లా మద్య నిషేధ మండలి ప్రెసిడెంట్ శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. సంచాలకులు శ్రీ జె. ఎస్. దేవదానం వందన సమర్పణ చేశారు.

గుడివాడ : మొన్న గుడివాడ ప్రెస్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీలక్ష్మీ విశ్రాంతిభవనంలో శ్రీ ఎం. రామారావు అధ్యక్షతన జరిగినది. వచ్చే నెల ఆరవతేదీ నుంచి గుడివాడలోని ప్రెస్‌వర్కర్స్ జీతం నెలకు అయిదు రూపాయలు పెంచవలసినదిగా ప్రెస్ యజమానులను కోరుతూ తీర్మానించారు.

సిద్ధాంతం : తణుకు తాలూకా సిద్ధాంతంలో 14 వ తేదీన నూతన అగ్రపత్రికి డాక్టర్ జి. సోమరాజు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ నల్లపరాజు రాజగోపాలరాజు అధ్యక్షత వహించారు. డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు ఉపన్యసించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ కె. ఎస్. ఆర్. తమ్మిరాజు వందన సమర్పణ చేశారు.

రామణక్కపేట : కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రామణక్కపేట హైస్కూల్ అదనపు భవనానికి సర్పంచ్ డాక్టర్ పోగుల శంకరరావు మొన్న శంకుస్థాపన చేశారు. శ్రీ తుమ్మూరు ముత్తారెడ్డి పలహారాలు పంచారు. శ్రీ చలపాక కోటేశ్వరరావు అభివందనలతో సమావేశం ముగిసినది.

బాపట్ల : రూరల్ సెంటర్ సమావేశం మొన్న శ్రీ పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. హైదరాబాద్ సోషల్ వెల్‌ఫేర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉమ్మారెడ్డి సుబ్బారావు అకాలమరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. శ్రీయుతులు జి. రామచంద్రరావు, టి. రాధాకృష్ణమూర్తి మాట్లాడారు.

గార్లదేయపురం : కర్నూలు సమితి అధ్వర్యాన ఇక్కడ దేశరక్షణ కార్యక్రమాలగురించి మూడు రోజుల శిక్షణ శిబిరం జరిగింది. మొదటిరోజు సభకు శ్రీ బైరెడ్డి పెదశివారెడ్డి అధ్యక్షత వహించారు. సాంఘిక విద్యా నిర్వాహకులు శ్రీ ఎం. రామేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లా ప్రజాసంబంధ శాఖాధిపతి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి, సమితి వికాసాధికారి శ్రీ బి. రామారావు, సర్పంచ్ శ్రీ బి. చిన్న రామకృష్ణారెడ్డి మాట్లాడారు. రెండవ రోజున సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రమణమిరెడ్డి, క్షేత్ర ప్రచారాధిపతి శ్రీ వి. శ్రీపతిరావు ప్రసంగించారు. మూడవ రోజున శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. జిల్లా శ్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి కుమారి శీరం కనుమాబాయి విషర పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

బందరు : స్థానిక కూరగాయల వర్తకసంఘం అధ్వర్యాన కూరగాయల మార్కెట్‌లో శ్రీ రాధాకృష్ణ ధనుర్మాస మహోత్సవాలు 15వ తేదీ నుంచి ప్రారంభమయాయి. వచ్చేనెల 22వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ప్రముఖ హరిదాసులచే హరికథా గానాలు, భరత నాట్యాలు నాటక ప్రదర్శనలు, అధ్యాత్మిక విషయాలపై ప్రసంగాలు నిర్వహిస్తారు.

బళ్ళారి : కర్ణాటక యువరచయితల ఎస్టేట్ కమిటీ 13వ తేదీన బెంగుళూరులో సమావేశమై వచ్చే మేనెలలో వారంరోజుల పాటు సదస్సు నిర్వహించి యువరచయితల సమస్యలు చర్చించ నిశ్చయించినట్టు కార్యదర్శి శ్రీ బి. కృష్ణభట్ తెలియజేశారు.

మంగళగిరి : పంచాయతీ సమితి వ్యవసాయ విస్తరణ శాఖాధికారుల, గ్రామసేవకుల ట్రేనింగ్ తరగతులు రెండు రోజులపాటు జరిగాయి. ప్రారంభోత్సవం సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి వెంకట రామిరెడ్డి జరిపారు. సభకు శ్రీ కె. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. బి.డి.ఓ. శ్రీ శ్రీనివాసరావు ప్రగతి ఉత్పత్తి వివరించారు. శ్రీ ఎ. కోటేశ్వరరావు మొక్కల అభివృద్ధి, వాటి రక్షణ చర్యలు వివరించారు. వ్యవసాయ శాఖ విస్తరణాధికారి శ్రీ ఎం. రామిరెడ్డి వందనాలతో సభ ముగిసినది.

మాచర్ల : కళాపారు శ్రీ దాల్మర్డ్ దుర్గాదుండిలి నూతన భవనానికి ఇటీవల గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం జరిపారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జూలకంటి నాగిరెడ్డి జండా ప్రతిష్ఠించారు. ఎం. ఎల్. సి. శ్రీ బి. ఆదినారాయణరావు అధ్యక్షత వహించారు. జిల్లావిద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుగుణ, నర్సరావుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. కె విశ్వనాథం తదితరులు ప్రసంగించారు. దుర్గామండలి అధ్యక్షురాలు శ్రీమతి కారుమంచి లక్ష్మీదేవమ్మ మండలి తరపున రక్షణనిధికి రు 116 సమర్పించారు. కలెక్టర్‌కు చేసిన పూలదండను సభలో వేలం వేయగా సర్పంచ్ శ్రీ కోకా శివరామయ్య రు 116 లను పాడారు. యువజన సంఘం అధ్యక్షులు శ్రీ కారుమంచి కోదండరామయ్య వందన సమర్పణతో సభ జయప్రదంగా జరిగినది.

జాంద్రపేట : మొన్న శ్రీ భట్టు వీరన్న, వీరక నాగయ్య హైస్కూల్‌లో "సైన్స్‌క్లబ్"కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరక వెంకయ్య ప్రారంభోత్సవం జరిపారు. విజ్ఞాన శాస్త్రోపాధ్యాయులు శ్రీ జి. పోరంబాబు క్లబ్ స్థాపనావశ్యకత వివరించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు పుచ్చల నాగేశ్వరావు, సయిద్ ఉస్మాన్, వీరక విష్ణుప్రసాద్, కర్నూరపు అంజనేయులు, పుచ్చల వెంకట్రావు, నాసిక నాగేశ్వరరావు, అప్పారాజు శ్రీరంగయ్య, కె. వీరరాఘవరావు, లేళ్ళపల్లి చిన చర్చలలో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, సాంఘిక శాస్త్ర అధ్యాపకులు శ్రీ చిజి కృష్ణ సాంఘిక శాస్త్ర క్లబ్‌ను కూడ వచ్చే యేడు తప్పక స్థాపిస్తామని సభకు తెలియజేశారు.

సహకారసంస్థల వస్త్రాలు పబ్లిక్‌లో
EROTEX FABRICS
ఈరోటెక్స్ ఫాబ్రిక్స్
దుప్పట్లు, తువ్వాళ్లు
అలంకారవస్త్రములు
దోవతులు, మల్లు
కోరా చొక్కాగుడ్డలు
మరియు
ఈరోడ్ చేనేత
సహకార సంఘములు LTD
ఈరోడ్
EROTEX
PARAMOUNT

## ఆకాశవాణి

### బుధవారం డిసెంబర్ 22

(శక 1887 పుష్య 1)

**విజయవాడ**

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుప్రభాతం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 లలిత సంగీతం, 7-30 సంగీతశిక్షణ, 7-45 గోటువాద్యం, 8-30 హైదరాబాద్ వలె. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాద్ వలె, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-30 సంగీతోత్సవం, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 ఫోకస్, 9-25 విరామసంగీతం, 9-45 సంగీతోత్సవం, 11-55 ఆంగ్లంలో వార్తలు, 12-00 వాతావరణ సూచన, జనగణమన: ప్రసార సమాప్తి.

**హైదరాబాద్-ఎ**

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులోవార్తలు, 7-15 లలితసంగీతం, 7-30 శారదా రామనాథన్, 7-45 రవిశంకర్: సితార్, 8-30 పేరి సుబ్బారావు: వయొలిన్, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం, 2-20 పద్మాగొల్లే, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్యపఠనం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష, 8-55 నేటివిశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 ఆంగ్లంలో వార్తలు, 11-00 నేటి భావన, జనగణమన: ప్రసార సమాప్తి.

**హైదరాబాద్-బి**

39.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11-45 శారదా రామనాథన్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 శారదా రామనాథన్, సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-30 సంగీతోత్సవం, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 సంగీతోత్సవం, 11-00 నేటి భావన, జనగణమ

# ప్రాజెక్టుల వ్యయంలో భవనాలకు మూడవవంతు

## దుబారా అవుతున్నట్టు శ్రీశైలంలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మార్కాపురం, డిసెంబర్ 20

ప్రాజెక్టుల వ్యయం అంచనా విలువలో మూడవవంతు ధనం భవనాల నిర్మాణం, తదితర సౌకర్యాలకు ఖర్చవుతున్నదని, ఈ దుబారాను అరికట్టవలెనని, విదేశాలతో పోలిస్తే ఇది ఎక్కువ అనిపిస్తుందని, రష్యాలోవలె దేశాలు వేసుకోవచ్చునని, ఇంజనీర్లు తరచు సమాలోచనలు సలిపి జాతీయ దృక్పథంతో త్వరితగతిన పనులు పటిష్ఠంతరంగా పూర్తిచేయవలెనని కేంద్ర జల, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డాక్టర్ కె.ఎల్.రావు మొన్న శ్రీశైలంప్రాజెక్టు పారిశ్రామిక శిక్షణ కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ పలికి భాషించారు.

సభకు ప్రాజెక్టు శాఖ ఆదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు అధ్యక్షత వహించారు. చీఫ్‌ఇంజినీర్ శ్రీ ఎం.ఎ. రహిమాన్ స్వాగతం పలికారు.

ఉద్యోగ శిక్షణ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ డి. రామారావు కేంద్రం నివేదిక సమర్పిస్తూ, ప్రస్తుతం 65 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, ఈ సంఖ్య వచ్చే ఆగస్టునాటికి 250 మందికి పెరుగగలదని, కేంద్ర ప్రభుత్వం దీని నిర్వహణకు, 10.8 లక్షలు మంజూరు చేసినదని, శిక్షణులకు ఉచిత వసతి కల్పించడమేకాక శిక్షణులలో మూడవవంతు ఉచితవేతనాలు ఇస్తామని తెలియజేశారు.

డాక్టర్ కె. ఎల్. రావు ఉపన్యసిస్తూ చీఫ్‌ఇంజినీర్ శ్రీ రహిమాన్ చెప్పిన ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న రెండు కాపర్ డామ్‌లమధ్య వున్న నీటిని వచ్చే నెల 31వ తేదీలోగ తోడివేస్తే అడుగున ఏమి వున్నది తెల్సుకొని, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం నాలుగు సంవత్సరాల లోపలే పూర్తిచేయవచ్చునని చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టువలన విద్యుచ్ఛక్తి వినియోగదారుకు రక్షువలో గిడ్డుబాటు కాగలదని, ప్రపంచ దేశాలన్నీ 1960 నాటికి అభివృద్ధి అంచనాలు నిర్ణయించుకున్నాయని, మన అంచనా 60-మిలియన్ల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తిచేయడానికి కృషి చేయవలెనని కేంద్రమంత్రి తెల్పారు.

శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ పి. వేంకటేశ్వరరావు అభినందనలతో కార్యక్రమం ముగిసినది.

విజయవాడ మేరీస్టెల్లా కాలేజి సహాయార్థం ప్రముఖ నాట్యతార కుమారి ఎల్. విజయలక్ష్మి రాజకుమారి టౌన్‌హాలులో నృత్యప్రదర్శన మిచ్చినప్పటి చిత్రం

## సైనిక మృతవీరులకు విద్యార్థుల జోహార్లు

### విజయవాడలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 20— ఇటీవల ఇండో-పాకిస్తాన్ సంఘర్షణలో నెలకొరిగిన వేలాది సైనిక మృతవీరులకు విజయవాడ వల్లూరు విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన నివాళ్ళర్పాంజలి ఘటించారు. యువజన నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు ఆవిష్కరించిన అజ్ఞాత మృతవీరుని చిహ్నంవద్ద అవనతములై జోహారులర్పించారు.

మాతృభూమి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఆత్మార్పణతో పరిరక్షించిన వీర సైనికులు సంస్థాపించిన సువర్ణవాక్యాన్ని కరదీపికగా యువజనులు స్వీకరించాలని శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ దానరి నాగభూషణంలు ఉద్బోధించారు.

ఈ సందర్భంలో జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వీరి నటి విజయలక్ష్మిబహుమతులనుప్రదానంచేయడం జరిగినది. ఇంతకుపూర్వం విజయవాడపట్టణ విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎ. అచ్యుతరావు స్వాగతం చెప్పారు. శ్రీ వెంకట నారాయణ నిష్కర్షణ చేశారు.

ఆంధ్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ శ్రీ సుధాకరరెడ్డి అధ్యక్షత

డిసెంబర్ 20—తొట్టంచేరు తి చిట్టత్తూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కందల విద్యార్థులనుంచి దేశరక్షణ నూలుచేసి పంపారు.

## మైసూర్‌కు ఐదువేల టన్నుల ఆంధ్ర బియ్యం

### దిగుమతి కాగలవని

### బెంగుళూరులో శ్రీ జెట్టి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, డిసెంబరు 20— రాష్ట్ర ఆహార శాఖమంత్రి శ్రీ జెట్టి 19 వ తేదీన ధర్మవరం నుంచి తిరుగు ప్రయాణమై బళ్ళారిలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ డిసెంబరు, జనవరి మాసాలలో ఆంధ్ర నుంచి అయిదు వేల టన్నుల బియ్యం, మద్రాసు నుంచి అయిదు వేల టన్నుల జొన్నలు మైసూరు రాష్ట్రానికి సరఫరా కాగలవన్నారు. డిసెంబరు జనవరి మాసాలలో రాష్ట్రం గడ్డు పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన అన్నారు.

## విజయవాడలో ఉపరాష్ట్రపతికి సన్మాన సన్నాహాలు

విజయవాడ, డిసెంబర్ 20— ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ విజయవాడ రాక సందర్భంగా 23 వ తేదీన కృష్ణాజిల్లా జాతీయ టీచర్ల యూనియన్ ఆధ్వర్యాన ఏర్పాట్లు జరుగుతున్న కృష్ణాజిల్లా విద్యార్థి ఉపాధ్యాయుల సమావేశంలో డాక్టర్ జకీర్‌హుస్సేన్‌ను సన్మానిస్తారు.

కావూరు, డిసెంబర్ 20—గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా కావూరులోని జిల్లా పరిషత్ సెకండరీస్కూల్. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జాతీయ రక్షణ నిధికి రు. 60 బహరత ప్రదానికి పంపారు.

## క్రీడాభిరామం

## నర్సాపురం జోన్ ఆటలపోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, డిసెంబర్ 20— పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం జోన్ ఆటల పోటీలు ఇక్కడ మునిసిపల్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఇటీవల నాలుగు రోజులపాటు జరిగాయి. సుమారు ఎనిమిది వందలమంది విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ అవంట పెద గోపాలం మొదటి రోజున జాతీయ పతాక ప్రతిష్ఠాపన గావించారు. చివరి రోజున జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు పురపాలక సంఘ కార్యదర్శి, ప్రత్యేక అధికారి శ్రీ ఎం. గోవిందరాజు అధ్యక్షత వహించారు. మాజీ పురపాలక సంఘం సభ్యులు శ్రీ అర్. శ్రీరామారావు బహుమతి ప్రదానం గావించారు.

### ఫలితాలు

విన్నర్స్ - సీనియర్స్ : బ్యాడ్మింటన్ శృంగవృక్షం, కబాడీ. అవంటవేమవరం, కోకో భీమవరం, బేస్‌బాల్. శృంగవృక్షం వాలీబాల్ అవంట, ఫుట్‌బాల్. నర్సాపురం, జూనియర్ బేస్‌బాల్ వీరవాసరం, ఇంటర్‌పుట్‌బాల్. నర్సాపురం కోకో భీమవరం, వాలీబాల్ అవంట, కబాడీ వీరవాసరం జనగణమన పాలకొల్లు.

## తాడికొండలో రాష్ట్ర చెడుగుడు పోటీలు : జనవరి 7,8,9 తేదీలలో ఏర్పాటు

గుంటూరు, డిసెంబర్ 20— గ్రామ యువకమండలి ఆధ్వర్యాన రాష్ట్రచెడుగుడు పోటీలు గుంటూరు జిల్లా తాడికొండలో వచ్చేనెల ఏడు, ఎనిమిది, తొమ్మిది తేదీలలో జరుగుతాయి. ఇతర వివరాలు ఈ నెల 25 వ తేదీ లోపుగా కార్యదర్శి, చెడుగుడు క్రీడోత్సవసంఘం, తాడికొండ, గుంటూరు జిల్లా "చిరునామా" ద్వారా తెలుసుకోవచ్చు

## ద్వితీయ ఆంధ్రరాష్ట్ర కో-కో పోటీలు: గుడివాడలో వచ్చే నెల 8, 9 తేదీలలో ఏర్పాటు

గుడివాడ, డిసెంబర్ 20 — స్థానిక కో-కో అసోసియేషన్ వారు టవున్ గేమ్స్ స్టోర్స్ వారి సహకారంతో ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర కో-కో టోర్నమెంట్స్ వచ్చేనెల ఎనిమిది, తొమ్మిది తేదీలలో ఇక్కడ జరపడానికి వర్జయిందారు. పోటీలు పురుషులకు, స్త్రీలకుకూడా వున్నాయి. బయటనుంచి వచ్చే టీములకు ఉచిత భోజన వసతులు వున్నాయి. స్త్రీలకు ప్రత్యేక నడుపాయాలు మహిళా సంఘం భవనంలో ఏర్పాటు చేశారు. ఇతర వివరాలు ఈ నెల 31 వ తేదీలోపుగా "శ్రీ పి. పాపారావు, అగ్రైజింగ్ సెక్రటరీ, గుడివాడ టవున్ అసోసియేషన్; ఫిజికల్ డైరెక్టర్: శ్రీ ఆకిన నేని నాగేశ్వరరావు కాలేజి, గుడివాడ, కృష్ణాజిల్లా" చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చు.

## పశ్చిమ గోదావరి తంతి-తపాలా శాఖ ఆటల పోటీలు

భీమవరం, డిసెంబర్ 21 — పశ్చిమ గోదావరి డివిజన్ తంతి-తపాల శాఖ ఉద్యోగుల దశమ వార్షికోత్సవం సందర్భంలో ఇక్కడ మొన్న జరిగిన ఆటల పోటీలలో ఈ కిందివారు గెలుపొందారు:

100 మీటర్ల రేస్: కె. ఆంజనేయులు-పాలకొల్లు. 200 మీటర్ల రేస్; జి. ఎ. పైడిరాజు-ఏలూరు. 400 మీటర్ల రేస్: జి. ఎ. పైడిరాజు. 800 మీటర్ల రేస్: జి. ఎ. పైడిరాజు. 1,500 మీటర్ల రేస్: పి. విక్టర్, బ్రాడ్ జంప్ ఎం. సత్యనారాయణ-పెనుగొండ. హైజంప్ ఆర్. అప్పారావు-పెనుగొండ. రాబిన్‌థ్రో జి. సూర్యారావు-కొవ్వూరు. డిస్కస్-థ్రో జి. సూర్యారావు. షాట్-పుట్: పి. జగన్మోహనరావు-తణుకు. స్లో సైకిల్ రేస్ వి. వెంకటేశ్వరరావు - భీమవరం. ఫాస్ట్ సైకిల్ రేస్ వి. వెంకటేశ్వరరావు. కబాడీ; ఎన్. సత్యనారాయణ.

## ఆదోని రెవిన్యూ డివిజనల్ ఆటల పోటీలు

ఆదోని, డిసెంబర్ 21— కర్నూలుజిల్లా ఆదోని రెవిన్యూ డివిజనల్ ఆటలపోటీలు ఇటీవల ఇక్కడ జరిగాయి. ఆలూరు, పత్తికొండ, యమ్మిగనూరు, కోస్గి ఆదోని డివిజనులు, సమీకులు పాల్గొన్నాయి. ఆదోని మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్- సెక్రటరీ శ్రీ ఎస్.పి. రంగనాయకులు జాతీయపతాకం ఎగురవేశారు. కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ పి. చలపతిరావు ఒలింపిక్ జ్యోతి వెలిగించారు. శ్రీ ఎస్. పి. రంగనాయకులు ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. పోటీలు నిర్వహించిన సెకండ్ లెఫ్టినెంట్ ఎస్. శేషగిరిరావును, ఐపీఎస్ అహ్మద్‌ను సన్మానించారు. ప్రశంసించారు.

బహుమతి ప్రదాన సభకు స్థానిక కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య వి. సి. సుబ్బయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ఆదోని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ టి. జి. వసంతగుప్త తమ సందేశమిచ్చారు. మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, రెవిన్యూ డివిజనల్ స్పోర్ట్స్, గేమ్స్ చైర్మన్ శ్రీ కె. వి. ప్రాణేశరావు ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆర్. హృదయ రంజన్ నివేదిక చదివారు, ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ శ్రీ ఎస్. శివన్నరెడ్డి విజేతలకు, బహుమతులు, సర్టిఫికెట్లు పంచారు.

పతకాలు : ఛాంపియన్ షిప్పులు : పురుషులు : శ్రీ జి. మజహరుద్దీన్, బాలురు : జి. మహమ్మద్ ఇస్మాయిల్, బాలికలు : కె. రాణిబాయి.

## స్కూలువిద్యార్థుల క్రికెట్ మ్యాచ్

### లంచ్‌సమయానికి ఇంగ్లండు జట్టుచే 24 పరుగులు

న్యూఢిల్లీ, డిసెంబరు 20 — ఇక్కడి లండన్ స్కూలు విద్యార్థులజట్టు భారత స్కూలు విద్యార్థుల జట్టుల మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్‌టెస్టు ఆఖరు రోజు పోటీలో నేడు భోజన విరామసమయానికి లండన్ స్కూలు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ల నష్టం లేకుండా 24 పరుగులను స్కోరు చేసింది.

విజయం సాధించడానికి ఇంగ్లండు జట్టు ఇంకా 238 పరుగులను స్కోరు చేయవలసివుంది.

నిన్న ఆట ముగిసే సరికి ఇండియా స్కూలు విద్యార్థుల జట్టు ఆట రెండవ ఇన్నింగ్స్‌లో మూడువికెట్ల నష్టానికి 76 పరుగులను చేసింది. ఆటమొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా జట్టు ఇంగ్లండు జట్టుపై 57 పరుగుల ఆధిక్యం సంపాదించింది.

నేటి ఆఖరురోజు పోటీలో భోజన విరామ సమయానికి 30 నిమిషాలు ముందుగా ఇండియా స్కూలు విద్యార్థుల జట్టు ఆట రెండవ ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లనష్టానికి 180 పరుగులను సాధించారు.

## భారత ఫుట్‌బాల్ జట్టు ఆటలో ఉన్నత ప్రమాణాలు

### రష్యన్‌జట్టు నాయకుడు శ్రీ స్టారోస్టిన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న రష్యన్ ఫుట్‌బాల్ జట్టు నాయకుడు శ్రీ అలెగ్జాండర్ స్టారోస్టిన్ మొన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత ఫుట్‌బాల్ జట్టు ఆటలో పూర్వంకంటే బాగా అభివృద్ధిచెందినదని. ఆటలో ఉన్నత ప్రమాణాలను కలిగివున్నదని అన్నారు.

అయితే భారత ఫుట్‌బాల్ జట్టు ఎంతబాగా అభివృద్ధిని సాధించినప్పటికీ సాంకేతికంగా స్వల్ప లోపాలు లేకపోలేదని శ్రీ స్టారోస్టిన్ వెల్లడించారు.

కొత్తగూడెం, డిసెంబర్ 20 —కొత్తగూడెం బొగ్గుగని పరిశ్రమ నిర్ణయం ప్రకారం సింధరేణి కాలరీ మేనేజిమెంట్ జాతీయ రక్షణ నిధికి రు. 33, 216/-లను చెక్కుద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సమర్పించింది.

## అధికాహారోత్పత్తికి విద్యుచ్ఛక్తి వినియోగం

### చిరునోములలో వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మదిర, డిసెంబర్ 20 — ఈనెల 13వ తేదీన ఇక్కడికి సమీపానగల చిరునోములలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ శాకిమూడి నారాయణ నాయకులను సభికులకు పరిచయం చేశారు. శ్రీ శీలం సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఎన్ని అంతరాయాలు, ఆటంకాలు కలిగినా కాంగ్రెస్ ప్రభుత్వం అవరోధాలు తొలిగించుకొని పురోగమిస్తున్నదని, ప్రజలు సానుభూతితో, సహనంతో ప్రభుత్వం కార్యకలాపాలను పరిశీలించవలెనని కోరారు.

పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఉపన్యసిస్తూ విద్యుత్ సుబావులకు ఉపయోగించి అధికాహారోత్పత్తి సాధించినప్పుడే దాని ప్రయోజనం నెరవేరినట్టవుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య ప్రసంగిస్తూ దేశానికి స్వాతంత్ర్యంలభించిన 17సంవత్సరాలలోను దేశంలో ఏవిధమైన మార్పు కలగలేదనడం ఒక నగ్నసత్యాన్ని కావాలని మరుగుపర్చడమే కాగలదన్నారు. శాసనసభ్యులు శ్రీ కత్తుల శాంతయ్య, మదిర సమితి అధ్యక్షులు శ్రీ వేమిరెడ్డి ప్రతాపరెడ్డి, ఖమ్మం సమితి అధ్యక్షులు శ్రీ ఉపేంద్రయ్య, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లక్కినేని నర్సయ్య, శాసనసభ్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్య తమ సందేశాలు వినిపించారు.

దేశరక్షణనిధికి గ్రామప్రజల నుంచి సేకరించిన రు 300 వెంగళరావుకు సమర్పించారు.

### గార్లపాడు

మదిర, డిసెంబర్ 20—ఇక్కడకు సమీపానగల గార్లపాడులో నూతనంగానిర్మించిన పాఠశాల భవనానికి పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు మొన్న ప్రారంభం కావించారు. ఈ సందర్భంగా వీర్పరిచిన బహిరంగసభకు మదిర సమితి ప్రెసిడెంట్ శ్రీ వేమిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ వుమ్మినేని కృష్ణమూర్తి నాయకులను ఆహ్వానించారు. సభలో శ్రీయుతులు శీలం సిద్ధారెడ్డి, కోట పున్నయ్య, కత్తుల శాంతయ్య దుగ్గినేని వెంకయ్య, బోడెపూడి వెంకయ్య మాట్లాడారు.

మైసూరు తృతీయ సంవత్సర ప్రణాళిక నాల్గవ సంవత్సరం కేటాయింపులను 99.5 శాతం మేరకు వినియోగించినట్టు బెంగుళూరు వార్త.

# వికలాంగులైన పిల్లలకు విశాఖలో పునరావాసం

## ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం: స్వర్గీయ రాణీ చంద్రమణీదేవికి జోహార్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విశాఖపట్నం, డిసెంబరు 20—

విశాఖపట్టణంలో వికలాంగులయిన బాలలకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి భవనాన్ని, నగదును విరాళంగా ఇచ్చిన స్వర్గీయ రాణీచంద్రమణీదేవికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ జోహారు లర్పించారు.

వార్తెలులో నిన్న ఉదయం రాణీ చంద్రమణీదేవి పిల్లల ఆసుపత్రికి, వికలాంగ బాలల పునరావాస కేంద్రానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర సాంఘిక భద్రతా శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. తిమ్మారెడ్డి మున్నగు ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, వికలాంగులయిన బాలలయెడ సంఘం సానుభూతి చూపి, వారికి ఉజ్జ్వలమయిన భవిష్యత్తును కలుగజేయడానికి సహాయపడాలని అన్నారు. వికలాంగ బాలలకు సహాయంచేసే బాధ్యత ప్రభుత్వానికికూడా కలదని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికై ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో కొంత మొత్తాన్ని కేటాయించినదని, ఆ మొత్తాన్ని ఆసుపత్రి పాలకవర్గానికి త్వరలోనే అందజేయడం జరుగుతుందనిఆశిస్తున ప్రకటించారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథరావు మాట్లాడుతూ వికలాంగులయిన వారి వివరాలను సేకరించడానికి జనాభా అధికారులు కృషి చేయాలని అన్నారు. వికలాంగుల శాఖ విడిగా ప్రభుత్వానికి సరిగా తెలియదన్న విషయాన్ని ముఖ్యమంత్రి అంగీకరించారు. రాష్ట్రంలోని వికలాంగులయినవారిని ప్రభుత్వం ఆశ్రద్ధ చేయదని, వారికి తగిన సహాయం కల్పిస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్రానికి కేంద్ర సాంఘిక భద్రతాశాఖ డిప్యూటీ మంత్రి తగు సహాయం చేయగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

వృద్ధాప్యవింధనుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల రూపాయలను ఖర్చుచేసినదని ముఖ్యమంత్రి అన్నారు, అయితే ఈ విషయమై ఇంకా ఎక్కువడబ్బు కావలసి వున్నది కనుక కేంద్ర సాంఘిక భద్రతా డిప్యూటీ మంత్రి తగు సహాయాన్ని సమకూర్చాలని విజ్ఞప్తిచేశారు.

ఈ పిల్లల ఆసుపత్రికి శాసనసభ్యుడు శ్రీ కంచెర్ల శ్రీరామమూర్తిఇచ్చిన అయిదువేల రూపాయల విరాళాన్ని గురించి ముఖ్యమంత్రి సభలో ప్రకటించారు.

ప్రధాన కార్యదర్శి డాక్టర్. పి. తిరుమలరావు నివేదికను సమర్పిస్తూ, ఆ ఆసుపత్రిలో ప్రస్తుతం 30 మంది పిల్లలకు వసతి కలదని, రెండేళ్లలో 100 మంది పిల్లలకు ఆసుపత్రిలో వసతిని సమకూర్చడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర గవర్నర్ ప్రభృతులు పంపిన సందేశాలను డాక్టర్ టి. ఆర్. శేషగిరి చదివారు. డాక్టర్ ముఖర్జీ వందన సమర్పణ చేశారు.

## హైదరాబాద్ జిల్లా కూరగాయల ఉత్పత్తిదారుల సంఘసమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 20—హైదరాబాద్ జిల్లా కూరగాయల ఉత్పత్తిదారుల సంఘ ప్రథమ సమావేశం పరిషత్ చైర్మన్ శ్రీ భోజరెడ్డి అధ్యక్షతన మొన్న యిక్కడ జరిగింది. తెలంగాణాలో ఇలాంటి పథకం యిదొక్కటే.

కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ నెలకొల్పడానికి కావలసిన పండ్లు కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ నుంచి సేకరించడానికి తగిన ప్రయత్నం చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ సొసైటీ పేరు ధనం క్రింద 23,218 రూపాయలు సేకరించామని సభ్యులు ప్రయత్నించి యింకా ఎక్కువ మందిని ఈ సహకార రంగంలోకి తీసుకొనిరావాలని శ్రీ భోజరెడ్డి ఉద్బోధించారు.

పేరధనంతో సమానంగా ధనాన్ని కేటాయించిడానికి రిజిస్ట్రార్‌ను అడగడానికి ఈ సమావేశం నిర్ణయించింది. తాండూరు, వర్గి డ్లాకులను మినహాయించి ఈ సొసైటీ హైదరాబాద్ జిల్లా మొత్తానికి విస్తరించి ఉంది.




2,000 గ్రాముల బంగారం కోసం మీరు చూసుకుంటున్నారు. ఈ ఆభరణములు 15 సంవత్సరములలో వస్తుంటే 6000 రూపాయల ఆదాయాన్ని గణించగలవు. బంగారము ఊరకనే పడివున్న మీ యినుప పెట్టెలను, బ్యాంకు వాల్టులను తెరవండి. మీ హృదయ కవాటములను తెరచి, దేశ సౌభాగ్యం కోసం మీ బంగారాన్ని సమర్పించండి. మీ బంగారాన్ని మేము 23.88 కారట్ల మేలిమి రూపంలోకి శుద్ధపరుస్తాము. మన పావన మాతృదేశ సేవాదీక్షపై దానిని పవిత్రీకృతము చేస్తాము. మీ బంగారం తిరిగి 15 సంవత్సరముల తరువాత, పవిత్రీకృతము చేయబడి, వెడుగు పెట్టబడి, శుభ్రపరచబడి, మీకు యివ్వబడుతుంది.

### మీ దేశానికి సేవ చేయండి — బంగారు బాండ్లు కొనండి

కాలాలపేక్ష దాచిన బంగారం విరుపయోగకరం. బంగారు బాండ్లలో పెట్టుబడిగా పెట్టిన బంగారం ఉపయోగకరమైంది-ప్రతి సంవత్సరం మీకు 10 గ్రాములకు 2 రూ చొప్పున సంపాదిస్తాడు. (ఒక కాసు 8 గ్రాములు తూగుతుంది.)

**ప్రశ్నలు అడగబడవు**

మీరు బంగారాన్ని, బంగారు నగలని, బంగారు నాణెములను, బంగారు బాండ్లలోనికి మార్చుకొన్నప్పుడు. మీకు అలా ఎల్లా పంత్రిమించాయి అన్న విషయం ఎవరూ మిమ్మల్ని అడగరు.

**మేలిమి పరుపబడిన బంగారం మీకు లభిస్తుంది**

పాత నగలు 18 నుండి 22 కారట్ల మేలిమి రూపంలోనే ఉంటాయి. (కాసులు 22 కారట్ల మేలిమి బంగారపువి). వీటిని మీరు బంగారు బాండ్లలోనికి మార్చుకుంటే మీ బంగారం 23.88 కారట్ల రూపంలోకి మేలిమి చేయబడుతుంది. ఈ మేలిమి రకం బంగారాన్ని మీరు 15 సంవత్సరాల తరువాత పొందుతారు. మీ పాతకాలపు నగలమీద రాబడిని సంపాదించుటకు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోండి. ఇవి మీకు మరల మేలిమి రూపంలో లభించినప్పుడు వాటిని మీరు ఎన్ని కారట్ల రూపంలోనికైనా, మీ కండ్లకు యింకా ఆహ్లాదాన్ని కలిగించే నమూనాలలో మార్చుకోవచ్చును. బంగారపు వెల హెచ్చుతే దానివలని పూర్తి లాభంకూడా మీదే.

**నగల కూలికి పరిహారం**

మీరు బంగారు నగలను యిస్తే, నగలు చేయించుకొనుటకు మీరిచ్చిన కూలికి పరిహారంగా, 10 గ్రాముల బంగారానికి 3 రూ. చొప్పున మీకు యివ్వబడుతుంది.

**బంగారు బాండ్లు వ్యాపార, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతాయి**

ప్రభుత్వం వారివద్ద బంగారం ఉంటే అంటే యంత్ర పరికరములకు, ముడి పదార్థములకు, రక్షణ సామగ్రికి మిక్కుటంగా అవసరమున్న విదేశీ మారకద్రవ్యమన్నమాట.

**సెక్యూరిటీలుగా బంగారు బాండ్లు**

బంగారు బాండ్లను సెక్యూరిటీగా పెట్టి మీరు బ్యాంకునుండి డబ్బును తీసికొనవచ్చును.

**పన్నులనుండి మినహాయింపు**

బంగారు బాండ్లనుండి వచ్చిన ఆదాయం కానిది పన్నులనుండి మినహాయింపబడుతుంది. బంగారు బాండ్లకు పెట్టే పాస్కు విధింపబడదు. బంగారు బాండ్లను అమ్ముటవలన వచ్చే లాభాలుకూడా పన్నులనుండి మినహాయింపబడుతాయి. బంగారు బాండ్లు మొట్టమొదట పొందినవారికి, ఒక సంవత్సరంలో 5,000 గ్రాముల బంగారం వరకు బహుమతి పన్ను విధింపబడదు. (సుమారుగా 429 తులాళ్ళు) 50,000 గ్రాముల వరకు (సుమారు 4,288 తులాలు) మొట్టమొదటిసారి; వారసులకి చెందేటప్పుడు, బంగారు బాండ్లపై ఎస్టేటు సుంకము విధింపబడదు

**బంగారు బాండ్లు ఎక్కడ దొరుకుతాయి**

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, మరియు కొత్త ఢిల్లీలో ఉన్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయములలోను, మరియు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా యొక్క అన్ని బ్రాంచీలలోను, దాని అనుబంధ బ్యాంకులలోను, బంగారు బాండ్లు యివ్వబడుతాయి.

**దేశానికి సహాయంచేయండి**

దేశం యొక్క మీకు అప్తులయిన వారియొక్క రక్షిష్టత మీరిచ్చిన బాండ్లలోనికి మార్చుకొనే బంగారంపై ఆధారపడి ఉంటుంది. దేశ సేవకు మీ బంగారాన్ని వినియోగించండి.

ఆర్థిక మంత్రాలయము, భారత ప్రభుత్వమువారిచే ప్రకటింపబడినది

మీకు ప్రియమయిన వారి కొరకు బంగారమును ప్రభుత్వంవద్ద దాచండి



HOW MUCH DO YOU GET IN JUST A SPOONFUL OF COCOA MALTINE !

ఇదిగో ఈ చెంచాలో నిండుగావున్న పదార్థం - మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజలవణాలు, విలువయిన ఏ,బి,బి-2 మరియు డి-విటమినులతోకూడిన ఆదర్శపోషక పదార్థం. బార్లీమాల్ట్, మీగడపాలు,కోకో, గ్లూకోస్‌లతో మేళవించిన మేలిరకపు పదార్థం. కోకోమాల్టీన్ అన్ని వేళలందును ఆదర్శ ఆహార పానీయము. అలసట చెందిన నరాలకు కోకోమాల్టీన్ శక్తి నిస్తుంది. నిద్రించే ముందు కోకోమాల్టీన్‌ను వేడిగా సేవిస్తే సుఖనిద్రను కలుగజేస్తుంది.

కోకో మాల్టీన్

శక్తివంతమయిన ఆదర్శ ఆహార పానీయం

కోకో మాల్టీన్ లాబొరేటరీస్

ప్రా. ప్రైవేట్ లిమిటెడ్, 46, పూసారోడ్డు, న్యూఢిల్లీ, ఫోన్ : 52835.

TL-NP-20

ఏరియా సేల్స్ ఆఫీస్ : కోకో మాల్టీన్ లాబొరేటరీస్ :
C/o M/s. డైరీ మీకిన్ బ్రూవరీస్ లిమిటెడ్, 142 A/16, పెండార్‌గాస్ట్‌రోడ్డు, సికిందరాబాదు.


Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor : Narla Venkateswara Rao.